## ప్రభుత్వం పథకాల్లో తప్పు చేస్తే సహించేది లేదు



2లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 15 అక్టోబర్ 2025 16 పేజీలు




# నిధుల మంజూరుకు నిరీక్షణ

### విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

2లో

పేద విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వము విద్యారంగంలో వినూత్న మార్పులను తీసుకువస్తూ నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు గాను ప్రభుత్వ పాఠశాలలకు పక్కాభవనాల నిర్మాణంతోపాటు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మూడేళ్లుగా విడుదల కాని నిధులు
తరగతులకు రానివ్వని పాఠశాలల యాజమాన్యాలు
ఆందోళనలు చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు
పెండింగ్ బిల్లుల విడుదలకు డిమాండ్

### మావోయిస్టు అగ్రనేత మల్లోజులతో పాటు 60మంది నక్సల్స్

# లొంగుబాటు..?

**ఎస్‌జెడ్‌సి సభ్యులు, డివిజన్ కమిటీ నాయకులు..**
**ఎనిమిది ఎకె 47, ఇతర ఆయుధాలు అప్పగింత..**

2లో



హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశం లోని అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లు తుందని బయటి శత్రుదేశాల సమస్యకంటే దేశంలో ఉన్న మావోయిస్టు పార్టీపై ప్రత్యేకమైన దృష్టి సారించి, గత రెండు సంవత్సరాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల లో ప్రత్యేక భద్రత బలగాలను ఏర్పాటు చేసి, వ్యూహాత్మకమైన రీతిలో చేపట్టిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమం ప్రభుత్వం ఆశించిన రీతిలో ఫలితాలను ఇస్తునే వస్తుంది.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

**- పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు - లబ్ధిదారులు వారంరోజుల్లో పనులు ప్రారంభించాలి - ఎమ్మెల్యే కడియంశ్రీహరి, ఎంపీ కడియం కావ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందుకే సంక్షేమ పథకాలన్నీ మహిళలపేరు మీదనే అమలు చేస్తుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



2లో

# నిధుల మంజూరుకు నిరీక్షణ

**మూడేళ్లుగా విడుదల కాని నిధులు**

**తరగతులకు రానివ్వని పాఠశాలల యాజమాన్యాలు**

**ఆందోళనలు చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు**

**పెండింగ్ బిల్లుల విడుదలకు డిమాండ్**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

పేద విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వము విద్యారంగంలో వినూత్న మార్పులను తీసుకువస్తూ నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు గాను ప్రభుత్వ పాఠశాలలకు పక్కాభవనాల నిర్మాణంతోపాటు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు ప్రారంభించి రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేద పిల్లలకు కార్పొరేట్ విద్యా అందించాలనే ఉద్దేశంతో బెస్ట్ అవైలబుల్ స్కీం 2022 23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వము ప్రవేశపెట్టింది. గత మూడు సంవత్సరాలుగా ఈ పథకం కొనసాగిస్తున్నారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులను లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పించారు. అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది. బెస్ట్ అవైలబుల్ పథకం నియమనిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే నిధులు చెల్లించాలి. అయితే గత మూడు సంవత్సరాలుగా బిల్లులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలలకు రానివ్వని పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలు కూడా చేపట్టారు. విద్యాశాఖ, కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టి వినతి పత్రాలు అందజేశారు. పాఠశాలలకు ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను రానివ్వడం లేదని బిల్లులు వెంటనే చెల్లించాలని విద్యార్థులు, తల్లిదండ్రు లు డిమాండ్ చేశారు. మంత్రులు, శాసనసభ్యులకు కూడా వినతి పత్రాలు అందజేశారు. ఎంపిక చేసిన విద్యార్థులను మాత్రమే ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్



పథకం కింద ప్రైవేటు విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు రెసిడెన్షియల్ విద్య, ఒకటవ తరగతి విద్యార్థులకు డేస్ కాలర్ విద్య అందిస్తున్నారు. పథకం కింద ఎంపికైన పాఠశాలలకు నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థి సంఘాల నాయకులు కూడా విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.42 వేలు, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థికి రూ.28 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే ఫైకానికి పాఠశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికి ఏటా టెక్స్ట్ బుక్స్, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, రెండు జతల షూ ఇవ్వడంతో పాటు ఐదవ తరగతి నుంచి హాస్టల్ వసతి కల్పించి భోజన సదుపాయం కల్పిస్తారు. గత మూడు విద్యా సంవత్సరంలో సూర్యాపేట జిల్లాలోని ఆరు పాఠశాలల యాజమాన్యాలకు రూ. 8.90 కోట్లకు పైగా బిల్లు పెండింగ్లో ఉన్నట్లు యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను తరగతులకు అనుమతించకపోవడంతో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలైనా ఇంతవరకు ఈ పథకం కింద ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోవడాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన కార్యక్రమాలు చేపట్టగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ పేద విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు వెంటనే బకాయి పడ్డ బెస్ట్ అవైలబుల్ పథకం నిధులు విడుదల చేయాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేట్ యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.



**ప్రభుత్వం పథకాల్లో**

# తప్పు చేస్తే సహించేది లేదు

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పై విచారణ జరుపుతాం**

**38వ డివిజన్ కార్పొరేటర్ ఇందిరమ్మ ఇల్లు నా దృష్టికి రాలేదు**

**రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ**

వరంగల్ సిటీ అక్టోబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పేదలకోసం ఇస్తున్న పథకాల్లో తప్పు చేస్తే అధికారులైనా పార్టీ నాయకులు కార్పొరేటర్లు ఎవరైనా సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే 4వేల పైగా లబ్ధిదారులకు ప్రతి నియోజకవర్గంకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం 200 కోట్లనునిధులను కేటాయిం చారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించాం, త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంభోత్సవం చేస్తాం దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పై విచారణ జరిపి అనార్హులపై చర్యలు తీసుకుంటాం. 38వ డివిజన్ కార్పొరేటర్ ఇందిరమ్మ ఇల్లుపై విచారణ జరిపి సహకరించిన అధికారులతో పాటు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్గా విధులు నిర్వహిస్తున్న మరి శెట్టి వేణు గోపాల్ మంగళవారం 20వేల లంచం కార్యాలయంలో తీసుకుండగా ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో స్థలానికి సర్వే చేయుటకు వేణు అసిస్టెంట్ సూర్య సూర్యవంశీతో స్థలాన్ని సర్వే చేసి 30000 డిమాండ్ చేయగా, సోమవారం రోజు పదివేలు తీసుకున్నారు. సర్వే రిపోర్టు చేసుకునే సమయంలో అసిస్టెంట్ సూర్య వంశి ద్వారా 20 వేలు లంచాన్ని తీసుకొని సమయంలో పట్టుబడ్డారు. సర్వేయర్ వేణు, అసిస్టెంట్ సూర్య వంశీ అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇద్దరినీ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**హాజరైన ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్**

మంథని ప్రభాతవార్త : క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రా యాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మావోయిస్టు అగ్రనేత మల్లోజులతో పాటు మరో 60మంది నక్సల్స్ లొంగుబాటు.. ?

**ఎస్జెడ్సి సభ్యులు, డివిజన్ కమిటీ నాయకులు..**

**ఎనిమిది ఎకె 47, ఇతర ఆయుధాలు అప్పగింత..**

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశంలోని అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందని బయటి శత్రుదేశాల సమస్యకంటే దేశంలో ఉన్న మావోయిస్టు పార్టీపై ప్రత్యేకమైన దృష్టి సారించి, గత రెండు సంవత్సరాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ప్రత్యేక భద్రత బలగాలను ఏర్పాటు చేసి, వ్యూహాత్మకమైన రీతిలో చేపట్టిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమం ప్రభుత్వం ఆశించిన రీతిలో ఫలితాలను ఇస్తునే వస్తుంది. అందులో భాగంగానే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా 2026మార్చి 31కల్ల మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో పీకివేస్తామని పలుసార్లు చేసిన శపథం నిజమనిపిస్తున్నది. అందులో భాగంగానే మంగళవారం మావోయిస్టు అగ్రనేత దివంగత మల్లోజుల కోటేశ్వర్ అలియాస్ కిషన్జీ సోదరుడు అయిన మల్లోజుల వేణుగోపాల్రావు అలియాస్ సోను, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన ఆధ్వర్యంలో 10మందికిపై ఎస్జెడ్సి సభ్యులు, డివిజన్ సభ్యులు కలుపుకుని మొత్తం 60మంది మావోయిస్టులు మహారాష్ట్ర గడ్చిరోలి పోలీస్ ఉన్నతాధికారుల ముందు లొంగిపోవడంతో మావోయిస్టుపార్టీకి మరో పెద్ద బిగ్షాక్ తగిలింది. వేణుగోపాల్ (సోను)తో పాటు యాదగిరి, సంధ్యలాంటి సీనియర్ అగ్రనేతలు లొంగిపోయిన వారిలో ఉన్నట్లు తెలుస్తుంది. మల్లోజుల వేణుగోపాల్రావు గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ వల్ల ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు పోతున్నాయని, ఉద్యమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని భావించి మావోయిస్టు కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇప్పటికే పలుమార్లు లేఖలు విడుదల చేసారు. దీనితో అటు మావోయిస్టు పార్టీలో, ఇటు ప్రజాసంఘాలలో, మేధావి వర్గాలలో, ప్రజల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఉద్యమంలో ఇక అనవసర త్యాగాలు వద్దంటూ 22పేజీల లేఖలో ఆయుధాలు వీడలన్న నిర్ణయంపై మావోయిస్టు పార్టీ క్యాడర్కు క్లారిటీ ఇచ్చారు. వేణుగోపాల్ ప్రకటన ఇవ్వడంతో దేశ వ్యాప్తంగా అలజడి మొదలైంది. మల్లోజుల వేణుగోపాల్ జగిత్యాల జైత్రయాత్రతో ఆయన ఉద్యమజీవితం ప్రారంభమైంది. గత 35సంవత్సరాలుగా నాటి పీపుల్స్వార్, నేటి మావోయిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఉద్యమంలో ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ కీలక నేతగా వ్యవహరించాడు. 2011 నవంబర్లో బెంగాల్లో జరిగిన ఎన్కౌంటర్లో ఆయన అన్న మల్లోజుల కోటేశ్వర్ అలియాస్ కిషన్జీ మృతి చెందారు. ఆ తర్వాత వేణుగోపాల్ భార్య తార అలియాస్ అరుణ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముందు లొంగిపోయింది. అప్పటి నుండి మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టు పార్టీ పంతాకు వ్యతిరేకంగా విధులు నిర్వహించినట్లు మావోయిస్టు పార్టీ ఆరోపిస్తుంది. ఈయనపై మహారాష్ట్రలో కోటి రూపాయల రివార్డు ఉంది. తెలంగాణ రాష్ట్రం పాత కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన మల్లోజుల వేణుగోపాల్ కొంతకాలంగా ఉద్యమానికి దండకారణ్యంలో దూరంగా ఉండి, లేఖలు విడుదల చేయడంతో మావోయిస్టు పార్టీ ఆయనను తప్పుపట్టింది. ఆయన వ్యవహార శైలిపై అనుమానాలు వచ్చిన మావోయిస్టు పార్టీ సహచర కేంద్ర కమిటీ నాయకులు వేణుగోపాల్కు ఇష్టంలేకపోతే మావోయిస్టు పార్టీకి ఆయుదాలు అప్పగించి, బయటకు వెళ్లిపోవాలని, లేనిపక్షంలో దండకారణ్యంలో పీపుల్స్ గెరిల్లా సభ్యులు ముట్టడించి ఆయుధాలు పిఎల్జిఏ స్వాధీనం చేసుకుంటుందని పార్టీ లేఖలు విడుదల చేయడంతో కొద్ది రోజుల నుండి వేణుగోపాల్ ఆయనతో ఉన్న మిగతా మావోయిస్టు సభ్యులు పోలీసుల నీడలో ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే మల్లోజుల వేణుగోపాల్పై వందకుపైగా కేసులు ఉన్నాయని, 69ఏళ్ల వయస్సులో ఆక్టివ్గా ముందుకు సాగాలేకపోతున్నాడని వదంతులు ఉన్నాయి. మంగళవారం లొంగిపోతున్న సమయంలో ఈ 60మంది నక్సలైట్లే కాకుండా మరికొంత నక్సల్స్ నాయకులు లొంగుపాటుకు వస్తారని మహారాష్ట్ర గడ్చిరోలి పోలీసులు లొంగిపోయిన వారిని మీడియాకు చూయించకుండా రాత్రి పొద్దుపోయే వరకు ఎదురుచూసినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. వీరందరిని బుధవారం భారత ప్రధాని మోది ముందు లొంగుపాటు చూయించేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం..? ఇప్పటికే వేణుగోపాల్ ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల నుండి ఎనిమిది ఎకె47లు, మరో ఐదు ఎస్ఎల్ఆర్లు, మరికొన్ని తుపాకులు, మందుగుండు సామాగ్రి పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. మల్లోజుల వేణుగోపాల్ ఆయన వెంట ఉన్న మిగతా 60మంది నక్సల్స్ లొంగుపాటును ఛత్తీస్ఘడ్ హోంమంత్రి విజయ్వర్మ స్వాగతిస్తున్నట్లు తెలిసింది.



## కల్లుగీత కార్మికసంఘం..

### మండల అధ్యక్షులుగా మల్లేషం

నెల్లికుదురు,అక్టోబర్ 14,ప్రభాతవార్త

కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన వీరగాని మల్లేషంను నియమించినట్లు అసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌని వెంకన్న తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం మండల మహాసభను



రాగిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడిన అనంతరం నెల్లికుదురు మండల శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.నెల్లికుదురు మండల కల్లుగీత కార్మిక సంఘం కమీటీని వారు ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి..కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షులుగా వీరగాని మల్లేషం,గౌరవ అద్యక్షులుగా గొల్లపల్లి యాదగిరి,ఉపాద్యక్షులుగా పెరుమాండ్ల వెంకన్న,బైరు యుగేందర్,మండల ప్రధాన కార్యదర్శిగా శీలం సత్యనారాయణ,సహాయ కార్యదర్శిగా కోటగిరి అశోక్,బత్తిని అశోక్,సోషల్ మీడియా మండల కన్వీనర్గా వీరన్న,కో కన్వీనర్గా పొన్నం మహేష్,కమిటీ సభ్యులుగా శీలం లచ్చన్న,పల్లె వెంకట్నారాయణ,బంకపల్లి వెంకన్న,వెంకటలక్ష్మి,కోటగిరి గుమ్మాల స్వామి,మెట్ల వీరన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా గ్యార్మీ జెండా పండుగ

పరకాల అక్టోబర్ 14 (ప్రభాత వార్త)

శాయంపేట మండలం గోవిందా పూర్ గ్రామంలో ముస్లిం సోదరులు గ్యార్మీ పండుగ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గోవిందా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హజరత్ సోఫీ ఖాజా మహనోద్దీన్ షా ఖాద్రి రహమతుల్లా దర్గాలో పీఠాధిపతి సోఫీ మహమ్మద్



ఖాజా ఫరీదోద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్యారీ కమిటీ సభ్యులు మేళతాళాలు, డప్పు, సన్నాయి వాయిద్యాల నడుమ సందల్ ఉరేగింపు నిర్వహించారు. దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా వద్ద మంగళవారం అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మసీదు కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసోద్దీన్ ఖాద్రి, రబ్బాని పాషా ఖాద్రి, రియాజుద్దీన్ ఖాద్రి, జియావోద్దీన్ ఖాద్రి, అబ్దుల్ ముతిన్ రిఫాయ్, బషీరుద్దీన్, మత గురువులు అజీమ్ రజా, హిమాముద్దీన్, అజీజుద్దీన్ ఖాద్రి, బాబా, అఫ్జల్ బియబాని తదితరులు పాల్గొన్నారు.

## జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ చాహత్ బాచ్ పైని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి

అక్టోబర్ 14 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగర కమిషనర్ చాహత్ బాచ్ పై ని మర్యాదపూర్వకంగా కలిసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి రానున్న దీపావళి పండగ సందర్భంగా హిందూ స్మశాన వాటికలో క్రిస్టియన్ సమాధులు ఆల్సోల్స్ డే రోజున ఎలక్ట్రిక్ లైటింగ్స్ ఏర్పాటు చేయాలని అలాగే డివిజన్లో పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ లను పూర్తి చేయాలని కోరడం జరిగింది దీనికి కమిషనర్ సనుకులంగా స్పందిస్తూ అతి త్వరలో కమిటీ హాల్ లను పూర్తి చేస్తామని దీపావళి ఆల్సోల్స్ డే రోజున విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు

## బొలేరో ట్రాక్టర్ ఢీ ఒకరు మృతి

కొత్తగూడ, అక్టోబర్ 14 ప్రభాత వా



మ్తండలంలోని పెగడపల్లి సమీపంలోని బంగారు కుంట వద్ద ట్రాక్టర్, బొలెరో వాహనం ఢీ కొని ఒక రు మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణ గండి గ్రామానికి చెందిన బంగారి వెంకటయ్య (45) సాదిరెడ్డిపల్లికి ఏపీ 36 టి ఏ 6356 గల బొలెరో వాహనంలో వెళుతుండగా మంగళవారం రాత్రి సమయంలో టాక్టర్ ను ఢీ కొట్టడంతో బంగారి వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తుల తెలిపారు. ఈ సంఘటన తెలవగానే సి ఐ సూర్యా ప్రకాష్, ఎస్ ఐ రాజ్ కుమార్ అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

## నవజ్యోతి పట్నాయక్ ను సన్మానించిన నేతలు

పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త )

సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమలో భాగంగా మంగళవారం పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఐసీసీ నాయకుడు నవజ్యోతి పట్నాయక్ ని టీ పి సీసీ పక్షాన అబ్జవర్ గా వచ్చిన గాలి అనిల్ కుమార్, దుర్గం భాస్కర్, ఎండీ. మక్షుద్ హైమద్, గుంజ రేణుక నారాయణ లను కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కమిటీల తరపున మాజీ శాసన సభ్యుడు మొలుగూరి బిక్షపతి, టీపీసీసీ ఎస్సి సెల్ వైస్ ఛైర్మెన్ డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు, సమన్వయ కమిటీ సభ్యులు కోయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సోద అనిత రామకృష్ణ, ఒంటెరు రామూర్తి, మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, పంచగిరి జయమ్మ, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, గొట్టే రమేష్, మంద సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ తదితరులు సన్మానించారు

## మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ కు శుభాకాంక్షలు

అక్టోబర్ 14 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)



కోమటి పల్లి గ్రామంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ కు(ఓ.బి.సి) ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామక సందర్భంగా వారికి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ,ఉపాధ్యక్షులు,నమిండ్ల.శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో46వ డివిజన్,కాంటెస్ట్,కార్పొరేటర్,వసుకుల.శంకర్,పల్లపు.రాజు,పెనుకుల.విజయ్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన (ఓ.బీ.సీ) ప్రధాన కార్యదర్శి తొట్ల.రాజు యాదవ్

అక్టోబర్ 14 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం తరలపెల్లిలో మాజీ ఉప సర్పంచ్,కొత్తపెల్లి.రవి తల్లి అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహంలో కలిసి పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొట్ల.రాజు యాదవ్,ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్,వస్కుల.శంకర్ గ్రామ పార్టీ,అధ్యక్షుడు,ఎండి.బషీర్,వనమాల.కనపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు,మానుపాటి.రాజు సీనియర్,నా యకుడు,ఎ నబోంయన.యాదగిరి,గున్నాల.గౌతం.ఇంద్రమ్మ,కమిటీ మెంబర్ యునాయకుడు,వ ఋనియాల.అజయ్,జిట్టా.చంటి,కొత్తపెల్లి.హరీష్, 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఇల్లందుల.సంతోష్ పాల్గొన్నారు.




## కొడిశల సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం

### ఓకరు అక్కడికక్కడె దుర్మరణం,,మరొకరికి గాయలు,

### ములుగు కు తరలింపు,,

### మిషన్ భగీరథ గద్దెకు డికొట్టి నభైకు,,

### శోక సముద్రంలో కొడిశల,ఓడ్డు గూడెం గ్రామాలు,,

మేడారం ప్రభాతవార్త

భైకు అదుపు తప్పి మిషన్ భగీరథ గద్దెను డికొట్టెను,ఈసంఘటన మండలం లోని ఒడ్డుగూడెం సమీపంలో చోటుచేసుకుంది, లింగాలకు చెంది ఊకె సమ్మయ్య భైకు పై మరొకరు కలసివస్తున్నారు. ఒడ్డుగూడెం



సమీపంలోకి రాగానె భైకు అదుపుతప్పింది, రోడ్డుపక్కనె గల మిషన్ భగీరథ గద్దెకు డికొట్టింది, ఊకె సమ్మయ్య తలకుబలమైన గాయలుతగిలి అక్కడికక్కడె మృతిచెందాడు, మరొకవ్యక్తి గాయాలుకాగా ఆసుపత్రికి తరలించారు. ఈవిషయం ప్రయణికుల ద్వారతెలవగా కొడిశల, ఒడ్డుగూడెం,లింగాల గ్రామాల గిరిజనులు అక్కడికి చేరుకుని పరశీలించారు రోడ్డుప్రమాదానికి గలకారణాలను తెల్సుకున్నారు. ..పస్రాకువస్తున్నక్రమంలో,పస్రాకు వెల్తామని భైకుపై బయలుదేరాడు, మద్యలో మరొకరు వస్తుండటంతొ ఇద్దరుకలసి వస్తున్నారు ఈక్రమంలొ దురదుష్టావశాత్తు భైకు అదుపుతప్పింది, ఈఘోరజరిగినట్లు ప్రమాదం జరిగిన తీరును బట్టితెలుస్తుందన్నారు. రెండొవ్యక్తికి కూడబలమైన గాయాలు తగిలినట్లుంది, ..శోకసముద్రంలొ గిరిజన గ్రామాలు,,!రోడ్డుప్రమాదంలొ ఓకరుమృతి చెందగా, మరొకరు గాయాలతొ ఆసుపత్రిలొ చికిత్స పొందుతున్నారు. కొడిశల ఒడ్డుగూడెం,లింగాల, బందాల, పోచాపురం, ఈప్రాంతగ్రామాల గిరిజనులు అంతాబందుత్వం కలిగినవాల్లె ఉన్నారు కన్నిటిపర్యంత మయ్యారు గొబ్బుమని రోదించడంతొ ఆగ్రామాల్లొ విషాదచాయలు నెకొన్నాయి. శోకసముద్రంవలె నెకొంది, పోలీసులు సంఘటన జరిగిన తీరును పరశీలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

## చేపలవేటకు వెళ్లి చెరువులోపడి యువకుడు మృతి

గార్ల, అక్టోబర్14, ప్రభాతవార్త:

చేపలవేటకు వెళ్లి చెరువులో పడి యువకుడు మృతిచెందిన విషాధసంఘటన మండల పరిధి గోపాలపురంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్ పాష తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామానికి చెందిన యువకుడు కంపాటి ఉపేందర్ (30), అదే గ్రామానికి చెందిన నర్సయ్యతో కలిసి సమీప అప్పసముద్రం చెరువులో చేపలు వేటకు సోమవారం సాయంత్రం వెళ్లారు. కొడుకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు చుట్టూ ప్రక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం తెల్లవారు జామున అప్పసముద్రం కట్టపై వెతగగా చెరువు కట్టపై మృతుని చెప్పులు, సంచి ఉండటాన్ని గమనించి అదే గ్రామానికి చెందిన కొందరు యువకుల సహాయంతో చెరువులో గలించగా ఉపేందర్ శవం లభ్యమైందని, చెరువులో ప్రమాద వశాత్తు తన కొడుకు కాలికి వల చుట్టు కొని మృతి చెంది ఉంటాడని, నా కొడుకుతో పాటు చేపల వేటకు వెళ్ళిన నర్సయ్యను విచారించాలని మృతుడి తల్లి కంపాటి కోటమ్మ దరఖాస్తులో పేర్కొంటూ పోలీస్ స్టేషన్ లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం ఫెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**-టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్**

**-పాఠశాలల్లో కొనసాగుతున్న టిఆర్‌టిఎఫ్ సభ్యత్వ నమోదు**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఫెండింగ్ బిల్లులన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్ డిమాండ్ చేశారు. మంగళవారం కాటారం మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఫెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, స్థానికత ఆధారంగా చేసుకొని 317జీఓ బాధితులందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబివి, టీజీఎంఎస్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘ సమావేశంను ఏర్పరచి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా, మండల స్థాయి నాయకులు హట్కర్ సమ్మయ్య, ఎం.పరంసింగ్, బెజుగం సతీష్ కుమార్, హట్కర్ రమేష్ నాయక్, పీర్ల మోహన్ రావు, రేపాల వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**-108 ప్రోగ్రాం మేనేజర్ నసీరూద్దీన్**

**-తాడిచర్ల పిహెచ్‌సీలో 108అంబులెన్స్ ఆకస్మీక తనిఖీ**

మల్హర్‌రావు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అంబులెన్స్ సేవలు మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని 108 ప్రోగ్రాం మేనేజర్ నసీరూద్దీన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తాడిచర్ల పిహెచ్‌సీ కేంద్రంలో 108 అంబులెన్స్‌ని 108ప్రోగ్రాం మేనేజర్ నసీరూద్దీన్, జిల్లా అధికారి రాజు నాయక్ ఆకస్మీక తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో ఉన్నటువంటి మెడిసిన్స్, మెడికల్ ఎక్విప్మెంట్స్‌ని వేరిఫై చేసి వర్కింగ్ కండీషన్ చెక్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా లాస్ట్ త్రీ మంత్స్ ఫర్మార్‌మెన్స్ గురించి సిబ్బందితో డిస్కస్ చేసినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడూ మెడిసిన్ అప్డేట్ చేసుకుంటూ అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా తాడిచర్ల పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ కుమార్‌ని కలిసి 108సేవల గురించి తెలుసుకున్నట్లు ప్రకటించారు. తనిఖీల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటీ జి.మహేష్, ఫైలెట్ సంపత్ తదితరులు ఉన్నారు.



# రక్తహీనతతో ఉండకుండా ఐరన్ ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలి

**-రక్తహీనత నివారణకు ఇందిరమ్మ అమృతం దోహద పడుతుంది..**

**-మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-కొత్తపల్లిలో ఘనంగా పోషణ మాసం వేడుకలు**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం మండలంలో సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ శివ రాణి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.రాధిక రెడ్డి హాజరై మాట్లాడారు. గర్భిణీలకు, బాలింతలకు సమతుల్య పోషకాహారం గురించి వివరించారు. అలాగే ప్రతి గర్భిణీ కూడా రక్తహీనతతో ఉండకుండా ఐరన్ ప్రోటీన్ ఫుడ్



తీసుకోవాలన్నారు. చిరు ధాన్యాలతో ఆహారం తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా గర్భిణీ దశ నుండి డెలివరీ అయ్యే వరకు 10 నుంచి 12 కేజీల బరువు పెరగాలని, అలాగే ఇమ్యునైజేషన్ కూడా తీసుకొని తగిన విశ్రాంతి, అదనంగా ఫీడింగ్ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కిషోర బాలికలకు రక్తహీనత నివారించడం కోసం ఇందిరమ్మ అమృతంలో మిల్లెట్స్, పల్లి పట్టి(చిక్కిస్) 15 రోజులకొకసారి 15 పీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నెలకు 30 చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దానిని ప్రతి ఒక్క కిషోర బాలిక కూడా తీసుకొని సరియైన పోషకాహారాన్ని తీసుకొని హిమోగ్లోబిన్ పర్సంటేజ్ పెంచుకోవాలని చెప్పారు. అలాగే వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల వరకు తీసుకునే జాగ్రత్తలను గురించి ఏజ్ వైజ్‌గా వివరించారు. సూపర్‌వైజర్ శివరాణి మాట్లాడుతూ.. గర్భిణీలకు, బాలింతలకు, యువతులకు, వృద్ధులకు సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆహారపు పిరమిడ్ గురించి వివరించారు. ఆహారపు పిరమిడ్‌లో ఏ ఆహార పదార్థాలు ఎంత క్వాంటిటీలో తీసుకోవాలో, వాటి ఉపయోగం ఏంటో తెలియజేశారు. అన్ని రకాల ఆహారాలు సమతుల్యంగా తీసుకుంటేనే సమగ్ర పోషణా లభిస్తుందని వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ కళావతి మాట్లాడుతూ..డిసిపి, చైల్డ్ హెల్ప్ లైన్ సేవల గురించి వివరించారు. బాలల హక్కుల గురించి, బాల్య వివాహం 2006 చట్టం గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని, 18 సంవత్సరాలలోపు బాల



బాలికలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అనే నెంబరు 24/7 పనిచేస్తుందని, ఆపదలో ఉన్న బాలబాలికలు ఎవరైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా వివరించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారధ మాట్లాడుతూ.. గవర్నమెంట్ నుండి వచ్చే ప్రతి స్కీమును కూడా తప్పనిసరి వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన డిపీఓ శ్రీలత

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారీని పరిశీలించారు. పల్లెప్రగతి పనులను పరిశీలించిన అనంతరం



రికార్డులు తనిఖీ చేశా రు. పారిశుధ్య పను లు నిరంత రం చే వ ట్టా ల ని వ ం చా య ం తీ కార్యదర్శి బీరెల్లి కర్ణా కర్‌ని ఆదేశించారు.

# పాఠశాలల పరిశీలన బృందాల ఏర్పాటు విరమించుకోవాలి

**-డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్, తిరుపతి**

మహాముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల తనిఖీల కొరకు తనిఖీ బృందాల పేరుతో ఏర్పాటు చేస్తున్న ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని, వీరి స్థానంలో ఎంఈఓలను డిప్యూటీ ఇఓ, డిఇఓలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని డిటిఎఫ్ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అశోక్, ఏ.తిరుపతి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిని మెరుగుపరచడానికి ఉపాధ్యాయాలని తరగతి గదులకు పరిమితం చేయాల్సినటువంటి పరిస్థితుల్లో పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 168 బృందాలను ఏర్పాటు చేయటం ద్వారా 1473 మంది ఉపాధ్యాయులని బడికి దూరం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం శోచనీయమని వారు అన్నారు. ఇప్పటికే పరిశీలన అధికారులు మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు శాశ్వత ప్రాతిపది కన నియామిం చక పోవడం మూలంగా పాఠశాలల పరిశీలన రోజుకు తగ్గిపోతూ ఉన్నదన్నా రు.





పరిశీలనా అధికారులను శాశ్వత ప్రాతిపదిక నియమించాల్సిన స్థితిలో పాఠశాల పరిశీలన బృందాల పేరుతో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసేటువంటి ఉపాధ్యాయులకు కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి లేదన్నారు. ఈ బృందాలలో కూడా పైరవీకారులకి, అధికారులకి అనుకూలంగా ఉండే ఉపాధ్యాయులకు అవకాశాలు ఇచ్చే పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ తనిఖీ బృందా ల్లో పనిచే యడాని కి వెళుతున్న టువంటి వారి స్థానాల్లో మరి కొంత మందిని డిప్యూటేషన్ మీద పంపడం ఇదంతా పాఠశాలలను నిర్వీ ర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నా ల్లో భాగంగానే చూడాలి ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ మీద ఎన్జీవోల యొక్క పెత్తనాన్ని చూస్తున్నామన్నారు. ప్రతిరోజు ఏదో ఒక ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయుని బడికి దూరం చేస్తూ ఉన్నారన్నారు. అనేక రకాలైనటువంటి ప్రోగ్రామ్లతో, కాంపిటీషన్స్‌తో, డాన్స్ ప్రోగ్రామ్లతో ర్యాలీలతో పాఠశాలలో నడిచే పరిస్థితి కనబడటం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో తనిఖీ బృందాలను నియమించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని వారు కోరారు.

# గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో యువత పయనించాలి

**ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య**



**చిట్యాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో యువత పయనించాలని ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు . మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భౌద్ధ మతాన్ని స్వీకరించిన రోజును పురస్కరించుకుని గౌతమ బుద్ధుడి చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందువుగా పుట్టి హిందువుగా మరణించబోనని, దేశంలో ఉన్న అన్ని మతాల గూర్చి అధ్యయనం చేసి చివరకు గౌతమ బుద్ధుడి బోధనలు సూక్తులు సిద్ధాంతాలు నచ్చి బౌద్ధమతాన్ని 14 అక్టోబర్ 1956న బౌద్ధ మతాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. ఆధునిక ప్రపంచానికి సరిపోయేది భౌద్ధ మతమేన ని అంబేద్కర్ బలంగా నమ్మినట్లు పేర్కొన్నారు. ప్రపంచాన్ని రక్షి ంచ గల శక్తి కేవలం భౌద్ధ మతానికి మాత్రమే ఉందని నమ్మినట్లు చెప్పారు. మనిషిని మానవతా విలువల వైపు నడిపించేధి భౌద్ధం మాత్రమే అని బోధిసత్వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేర్కొన్నట్లు చెప్పారు. ప్రపంచంలో గౌతమ బుద్ధుడు పుట్టిన తర్వాతే మానవ పరివర్తన కోసం మొట్ట మొదట ప్రేమ , దయ, జాలి, కరుణ, దానం, శీలం ,ప్రజ్ఞ, సమత వంటి గొప్ప సిద్ధాంతం తో పాటు మైత్రి, ధ్యానం వంటివి ఉద్భవించాయని అంబేద్కర్ పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. తధానంతరం మానవ కళ్యాణం కోసం త్రిచరణములను, పంచ శిలాలను ఆస్టాంగా మార్గాలను, 11 పారమిధులను 24 మానవ జీవన సూత్రాలను, మనషి పకృతి జీవనాధారంలో బుద్ధుడు కనుగొని ఇతరులకు వర్తించే విధంగా శ్వాస, ధ్యాస, మనసు ,శరీరానికి ఉన్న సమతా భావాలను, సామాజిక శాస్త్ర, విజ్ఞానము, జ్ఞానంతో భారత దేశం దేశంలో బుద్ధుడు 45 ఏళ్ల పాటు కాలి నడకన ప్రయాణిస్తూ, తాను దమ్మ జ్ఞానాన్ని ప్రజలకు బోధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గడ్డం సదానందం, కట్కూరి మొగిలి, పాముకుంట్ల చందర్, మొగిలి ,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-మృతురాలి కుటుంబానికి మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన ఇసునం లక్షి ్మ పిడుగుపాటుకు గురై మరణించగ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పరామర్శలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఒడిపిలవంచ మాజీ సర్పంచ్ కోడి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**-మహదేవపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాపు**

మహదేవపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి(ఎఫ్ఎండి) నివారణ టీకా కార్యక్రమం 15 అక్టోబర్ 2025 నుండి 14 నవంబర్ 2025 వరకు నిర్వహించబడుతుందని మహదేవపూర్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాపు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ఎద్దులు, ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా ఉచితంగా వేయబడుతుందని తెలిపారు. ఈ టీకా పశువుల ఆరోగ్య రక్షణకు, పాల ఉత్పత్తి పెరుగుదలకు, వ్యాధి వ్యాప్తి నివారణకు అత్యంత అవసరం అని తెలిపారు. రైతు సోదరులు తమ గ్రామాలకు సంబంధించిన తేదీల్లో తమ పశువులకు టీకా వేయించుకోవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు. టీకా ఉచితం, సురక్షి తం తప్పనిసరి అని అన్నారు.

**-టీకా నిర్వాహకులు..కాళేశ్వరం క్లస్టర్:** జూనియర్ వెటర్నరీ అధికారి (జేవిఓ) తిరుపతి,8919941484, మహదేవపూర్ క్లస్టర్: వెటర్నరీ అసిస్టెంట్ (విఏ) కె.నాగభూషణం, 9441558754, సూరారం క్లస్టర్: గోపాలమిత్ర, జి.రాజబాబు, 9381110469, పర్యవేక్షకులు: వెటర్నరీ వైద్యులు డాక్టర్ బి. రాజబాపు, 9121213145. కావున రైతు సోదరులు పై సిబ్బందిని సంప్రదించి తమ గ్రామాల టీకా షెడ్యూల్ వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు. అందరి సహకారంతో మహదేవపూర్ మండలాన్ని గాలికుంటు వ్యాధి రహిత మండలంగా మార్చుకుందామని పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాపు తెలిపారు.

## అప్పాల కొమురయ్యను పరామర్శించిన పుట్ట మధు

మల్హర్‌రావు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మల్హర్ రావు మండలం లోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ అప్పాల కొమురయ్యకి వెన్నె ముకకు సంబంధిం చిన శాస్త్రచికిత్స జరగగా పరమార్శించి కాసేపు సరదాగా ముచ్చటించి యోగక్షేమాలు అడిగి మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ తెలుసుకున్నారు. వారి వెంట మాజీ సర్పంచ్ పగడాల ధనలక్షి ్మ-నారాయణ, మాజీ ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్స్ కొమ్మెర లక్ష ్మణ్, మడిపోజు వెంకట చారి, సీనియర్ నాయకులు కాటం సత్యనారాయణ, పగడాల పెద్ద లింగయ్య, నౌళ్ల సంపత్, బడితల వెంకటస్వామి, యూత్ నాయకులు కౌటం రవి, సతీష్, పగడాల రాము, బడితల కార్తీక్, శ్రీరాముల ప్రశాంత్, చంద్రశేఖర్, సంజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**-యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**-గ్రామాల్లో నూతన వ్యక్తులు అగుపిస్తే సమాచారం అందించాలి**

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-ఎడపల్లిలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్**

మహదేవపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లిని కాటారం డీఎస్పీ సూర్య నారాయణ, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లుతో కలిసి మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కాటారం సూర్య నారాయణ మాట్లాడుతూ..నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గంజాయి, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. కొత్తవారు ఎవరు ఊరిలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. ఊరిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలపడం జరిగిందన్నారు. అలాగే పది లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్ లేని మూడు వెహికిల్‌లను సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణతో పాటు మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, మహదేవపూర్, పలిమెల, కాళేశ్వరం ఎస్సైలు కే.పవన్ కుమార్, శశాంక్, జె.రమేష్, గన్‌రెడ్డి తమాషా రెడ్డి, టీజీఎస్పీ పార్టీ, సివిల్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

మహదేవపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన నగునూరి రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులుగా గత కొన్నాళ్లుగా కొనసాగుతున్నాడు. మంగళవారం మంథని క్యాంపు కార్యాలయంలో మహాదేవపూర్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాలసర్ప పూజలకు భక్తుల రద్దీ

మహదేవపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయినటువంటి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాలసర్ప, రాహుకేతు పూజలు నిర్వహించారు. కాలసర్ప, రాహుకేతు పూజలకు మంగళవారం శ్రేష్టమైన రోజని ఈవారం రోజున కాలసర్ప పూజలు నిర్వహిస్తే సకల దోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.



## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో శిక్షణ

### ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకుల అభివృద్ధి దిశగా మరో కొత్త కార్యక్రమాన్ని చేపట్టినట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. వోల్వో డంప్ ట్రక్కు ఆపరేటర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ శిక్షణకు పదవ తరగతి ఉత్తీర్ణులు, కనీసం మూడు సంవత్సరాల హెవీ వాహనాల డ్రైవింగ్ అనుభవం కలిగి, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న నిరుద్యోగ యువకులు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని ముఖ్యంగా సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు, భూ నిర్వాసితులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి బ్యాచ్‌లో 60 మందికి మూడు నెలలపాటు శిక్షణ అందించబడుతుందని జీఎం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు మధ్య ఉండాలని చెప్పారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన సంవత్సరం, మరియు మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని వివరించారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సడలింపులు, వయస్సు మినహాయింపులు వర్తిస్తాయని పేర్కొన్నారు. అయితే, ఎంపికైన వారికి ఏ విధమైన స్టైపెండ్ లేదా భృతి ఇవ్వబడదని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తిగా వారి సొంత బాధ్యతపై, స్వయంగా ఖర్చులతో కొనసాగించవలసి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అక్టోబర్ 10లోపు సంబంధిత ఎంవీటీసీ (మైన్ వోకేషనల్ ట్రైనింగ్ సెంటర్) వద్ద సమర్పించాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా స్థానిక యువతకు తగిన సాంకేతిక నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సింగరేణి చేపడుతుందని జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

## దాతల దాతృత్వం హై స్కూల్ విద్యార్థులకు ఆట దుస్తుల పంపిణీ

### దాతలకు ఘన సన్మానం.

చిట్యాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఆట దుస్తులను ఎంఈఓ రఘుపతి , దాతలు దేవ వీరన్న, పొగళ్ల మహేందర్ రెడ్డి, బొమ్మ శ్రీనివాస్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆట దుస్తులను అందించాలని, సంకల్పించారు. అదే తడవుగా దాతలను కలిసి వివరించారు. మానవసేవయే, మాధవ సేవ అని దాతలు దేవ వీరన్న, పొగళ్ల మహేందర్ రెడ్డి, బొమ్మ శ్రీనివాసులు ముందుకు వచ్చి రూ 60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతల సహకారంతో వచ్చిన రూ 60 వేల తో ఆట దుస్తులను కొనుగోలు చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం దాతులకు ఎంఈఓ రఘుపతి, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమోళి, కుచన పెల్లి శ్రీనివాస్, బుర్ర సదయ్య, రామ్ నారాయణ, గడ్డం శంకర్, పిడి సూధం సాంబమూర్తి, ఉస్మాన్ అలీ, నీలిమారెడ్డి, సరళ దేవి, విజయలక్ష్మి శ్రీ, కల్పన, సుజాత, మోనిక, బుజ్జమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి రేసులో కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త:



భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేసులో టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామానికి చెందిన, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్ష రేసులో ఉన్నారు. మంగళవారం నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడికి ఎన్నిక అభిప్రాయ సేకరణకు వచ్చిన అబ్జర్వర్లకి దరఖాస్తు పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇష్టముగా పనిచేసిన, గత 15 సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఎంతోమంది యువజన కాంగ్రెస్ సైనికులను తయారు చేసి పార్టీకి కొత్త తరాన్ని అందించడానికి నా పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. అధిష్టానం గుర్తించి నాకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

## పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన గండ్ర

టేకుమట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలం లోని రామకిష్టాపూర్ (టి)గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ మాజీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల శ్రీను, మాజీ సర్పంచ్ సదయ్య మాతృమూర్తి కీ.శే కట్ల లింగక్క (60) పరమ పదించగా మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ముఖ్య నాయకులు ఆది రఘు, బందెల నరేష్, పోతనవేణి ఐలయ్య, నేరెళ్ల శ్రీనివాస్, కొండ్ర ఓదెలు, అప్జల్, అచ్చే లచ్చయ్య, సాద. మహేందర్, నిమ్మల స్వామీ, గిరవేణి. భాస్కర్, బోండ్ల సతీష్,, నూనెటి కుమార స్వామి, అరుణ్ కుమార్, నూనెటి రాజు, సాద. తిరుపతి, రాం రాంచందర్, కోలుగురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి

### జిల్లా మహిళా నాయకురాలు రజిత

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



బీసీ జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఎసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంరవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.

## " ఇండస్ట్రియల్ సోషియాలజీ" పుస్తకాన్ని ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వ విద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, సోషియాలజీ విభాగానికి చెందిన సహ ఆచార్యుడు డాక్టర్ కుంటా అయిలయ్య రచించిన ఇండస్ట్రి యల్ సోషియాలజీ" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అయిలయ్యను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, సోషియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం. స్వర్ణలత, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల పోటీలలో ఘన విజయం పొందిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :



బొల్లికుంట వాగ్దేవి కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కఠినమైన పోటీతత్వం మధ్య సాఫ్ట్‌బాల్, కోకో విభాగాలలో జట్లు అద్భుత ప్రదర్శన కనబరచి రెండవ స్థానాన్ని సాధించాయి. ఈ విజయంతో కళాశాల క్రీడా రంగంలో మరొక గౌరవాన్ని సొంతం చేసుకుంది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సమాన ఉత్సాహం కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె క్రీడలు శారీరక సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ గుణాలు, సమన్వయ భావనలను పెంచుతాయని వివరించారు. విద్యార్థులు నిరంతరం ఇలాంటి పోటీలలో పాల్గొని కళాశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ క్రీడా విభాగం తరఫున విద్యార్థుల కృషిని ప్రశంసించారు.

## ఖమ్మం యూనివర్శిటీ పీజీ కాలేజీని సందర్శించిన వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఖమ్మంలోని యూనివర్సిటీ పీజీ కాలేజీని మంగళవారం సందర్శించారు. ఆయన కాలేజీ ప్రాంగణంలో ఉన్న వసతులు, గ్రంథాలయం, తరగతి గదులు, వ్యాయామ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలేజీలోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వసతులు, వనరుల వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్. రవికుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ సిబ్బందిని వైస్ చాన్సలర్‌కు పరిచయం చేసి, కాలేజీ కార్యకలాపాలపై వివరాలు అందించారు.

## జర్నలిజం నూతన పాఠ్య ప్రణాళిక ఆమోదం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) సమావేశం విభాగాధిపతి డాక్టర్ ఆది రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బి.ఏ. మొదటి సంవత్సరం (ప్రథమ, ద్వితీయ సెమిస్టర్) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య ప్రణాళికను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మార్గదర్శకత్వంలో సరికొత్త సిలబస్ రూపకల్పన చేసి, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆమోదించిన వారిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సతీష్, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ శాంత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ యాదగిరిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, సుధాకర్, డాక్టర్ పుల్లా రమేష్, హరికుమార్ తదితర బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా డిసిసి అధ్యక్షుడి ఎన్నిక

**ములుగు జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి ఆరుగురు పోటీ.**





**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు ప్రారంభమైంది. పార్టీ పునర్నిర్మాణం, నాయకత్వ బలోపేతం లక్ష్యంగా సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని చల్వాయి లోని పి.ఎస్.ఆర్ గార్డెన్లో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యర్యంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మరియు నూతన డీసీసీ అధ్యక్షుల అప్లికేషన్ ప్రక్రియ సమావేశంకు ముఖ్య అతిథిగా ఏ.ఐ.సీ.సీ. అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం, అప్సర్ జాసుసి లు హజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి పారదర్శకత, నిబద్ధత, సామర్థం కలిగిన నాయకులకే ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ప్రజలతో, కార్యకర్తలతో అనుబంధం ఉన్నవారే పార్టీ భవిష్యత్తు నేతలు అవుతారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదు అని, పార్టీ కార్యకర్తలు, మాజీ పదవి దారులు. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, సివిల్ సొసైటీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని ఎంపిక చేస్తాం అని అన్నారు.కొద్దిమందికే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు, మహిళలు, యువత వంటి . అన్ని వర్గాలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ఈ అభియాన్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చు అని అన్నారు. పార్టీ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమైంది అని అన్నారు. సమావేశం అనంతరం డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్లను ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టి. పి.సి.సి.ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఇరుస వడ్ల వెంకన్న, చీడం రామ్మోహన్రావు, నూరవునేని నాగేశ్వరరావు, అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి పరిశీలకులు సాగరికరావు, నాగేందర్ రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్యాల నాగమణి, ఐ.ఎన్.టి.యు. సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి సుధాకర్, తొమ్మిది మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, గోవిందరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, జెట్టి సోమయ్య, రస్పుత్ సీతారాం నాయక్, తేళ్ల హరిప్రసాద్, పులుగుజ్జు వెంకన్న, చింత క్రాంతి, గుండెబోయిన నాగలక్ష్మీ, అనిల్, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, మిరియాల యాదగిరి రెడ్డి, జంపాల ప్రభాకర్, చంద్రశేఖర్, పేండం శ్రీకాంత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల గద్దెల పనులకు మోక్షం

**ముమ్మరంగా సాగుతున్న గద్దె ల పనులు,,**
**తొందరగా కావాలని కలెక్టర్ ఆదేశం,,**
**పునాదిపనుల్లో నిమగ్నమైన మిషన్లు,,**
**అందరి దృష్టంతా గద్దెల పనులపైనే,,**

**మేడారంప్రభాతవార్త శ్రీ 14** మహజాతర పనుల్లో బాగంగా గద్దెలపనులు వేగిరం అవుతున్నాయి. గద్దెల పనులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది .గద్దెల పనులు ముందస్తుగా కావాలని మంత్రిసీతక్క, ఆదేశించారు. జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ సైతం అధికారులను పురమాయిస్తున్నారు రెండురోజుల్లో గద్దెలపనులు ప్రారంభం చేస్తారని రెవిన్యుశాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి సైతం తెలిపిన విషయం విదితమె గద్దెల పనులు రూ 231 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు చేయిస్తామని మంత్రి తెలిపారు ఈక్రమంలో మంగళవారం గద్దెలవెనుక వైపున పనులు ప్రారంభమయ్యాయి మిషన్లతో మట్టిని తీస్తున్నారు, ఈపనులు గద్దెలనిర్మాణాని కని పి ఆర్ అధికారులు తెలిపారు. పనులు ఏ మాత్రం ఆలస్యం లేకుండా ముమ్మరంగా చేస్తున్నారు, పనులను బట్టిచూస్తె తొందరగా చేసెవిదంగా ఉన్నాయి, మిషన్లతొ మట్టిని తోడి లారీల్లోపోస్తె బయటపోస్తున్నారు..రెండునెలలో పనులుపూర్తయె విదంగా చేస్తున్నారు. ఇప్పటికె ఆలస్యం అయిందని జాతర సమీపిస్తుంది భక్తులరద్దీ పెరిగుతుంది, ఈక్రమంలో పనులు కూడతొందరగా చేస్తె బాగుంటుందని అన్నిశాఖల అధికారులు పనులను ప్రారంభించి పూర్తి చేయలని పదె పదె చెప్పుతున్నారు, కేవలం గద్దెలపనులు మాత్రమె చేస్తున్నారు,ఈ పనులు ముందుగా పూర్తయితె బాగుంటుందని ఉద్దేశ్యంతొ చేస్తున్నారు.



# మంగపేట మండలంలో పంటలను పరిశీలించిన వేణుగోపాల్



మంగపేట అక్టోబర్ 14, ప్రభాతవార్త.

ప్రస్తుతం ప్రకృతి లో అనేక మార్పులు రావడంతో అధికంగా వర్షాలు, ఎండలు వస్తున్నాయని దీనితో పంటల్లో చీడ పీడలు అధికంగా వస్తున్నాయని దీనితో పంటల్లో పంట నష్టం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి. ఆర్.వేణుగోపాల్ అన్నారు మంగపేట మండలంలోని గ్రామాల్లో వరి పొలాలను ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి.వేణుగోపాల్ ఏఈఓ మహేష్ తో కలిసి మంగళవారం సందర్శించడం జరిగింది .ప్రస్తుత వాతావరణ పరిస్తుతుల వలన వరి పంటలో బాక్టీరియా, ఆకు ఎండు తెగులు ,ఆకు చుట్టు పురుగు ఉధృతి అధికంగా గమనించడం జరిగింది అని తెలిపారు .ఆకు ఎండు తెగులు వచ్చిన పొలాలు ఎండు గడ్డిలా అవుతాయని దానిని తెగులు ప్రారంభ దశలోనే గుర్తించాలన్నారు. నివారణకు పూత దశలో ఉన్న పొలాలకు ప్లాంటోమైసిన్, పోశామైసిన్ 100 గ్రాములు ఒక ఎకరానికి ,పూత దశలో లేని పొలాలకు ప్లాంటోమైసిన్, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వాడాలి,అలాగే ఆకు చుట్టు పురుగు నివారణకు కోరజెన్ 18.5, 0.3 ఒక లీటర్ నీటికి వాడాలి , ప్రొక్లైమ్ 100 గ్రాముల ఎకరానికి సుడిదోమ నివారణకు 1లీటరు నీటికి 1గ్రాము చెస్ మందును కలిపి ఆకు తడిచే విధంగా పిచికారి చేయాలని ఆయన అన్నారు. కంకి నల్లి నివారణకు స్పైరోమేసిఫిన్ 1 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి అని సూచించారు. రైతులు ఎరువులు, పురుగుమందులను తగిన మోతాదులో వాడాలని విచక్షణా రహితంగా వాడ.వద్దని తెలిపారు. ముందుగా వారిలో వచ్చే చీడ పీడలను గుర్తించాలని ఆయన సూచించారు. వారి వెంట రైతులు నూనె లింగయ్య,బొమ్మరబోయిన రమేష్ ,పెంట్యాల సాంబయ్య,ఉడగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# కాటాపురం కబడ్డీ క్రీడాకారులకు అధికారుల ప్రశంసలు

**గ్రీన్ మిషన్ స్కూల్ మణుగూ రు ప్రిన్సిపాల్ ప్రోత్సాహం,,**
**వార్డెన్ శ్యామిల్ ,,పి ఈ టి వెంకటేశ్వర్లు కృషి,ఎంతో,,**
**వడ్లకొండ విద్యార్థుల ప్రతిభ పైకి ఎదగాలి,,**



**మేడారం ప్రభాతవార్త శ్రీ 14** చిన్నవయస్సులో ఈ పిల్లలు చిచ్చరపిడుగుల వలెనె కబడ్డీ పోటీల్లో తలపడి ముందంజలో వస్తున్నారు, మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన వడ్డకొండ రాజు లక్ష్మి ్మ ల ఇద్దరు కుమారులు కబడ్డీలో రాణిస్తు న్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు లోని గ్రీన్ మిషన్ స్కూల్ లో చదువుతున్నారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ పుల్లారావు ప్రోత్సాహం ఎంతో ఉంది, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఎదగాలని ఆకాం క్షి ంచెది, అంతేకాకుండా పీ ఈ టి వెంకటేశ్వర్లు శిక్షణ ఇస్తూ ఆట, పాటల్లో రాణించె విధంగా కృషిచేసెది, మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి క్రీడల దాక పోటీల్లో గెలిచిపతకాలను సాదించెవిధంగా శిక్షణ ఇచ్చేది, మణుగూరులోని గ్రీన్ మిషన్ కీర్తి,ప్రతిష్ఠలు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఇందులో ఆడిగెలిచి పతకాలు, కప్ గెలవాలని అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటు ములుగుజిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువ కులు, అభినందిస్తున్నారు. కాటాపురం గ్రామానికి పేరుకీర్తులు, కని పెంచిన తల్లిదండ్రుల కళలు నిజంచేయలని కోరు తున్నారు. చదువుకుంటున్న హైస్కూల్కు పేరుతేవాలని అందరు కోరుతున్నారు.

# అడవిలో చెట్టును ఢీకొట్టిన ఇసుక లారీ

**గాయలతోబయటపడిన డ్రైవర్,**
**తృటిలో తప్పిన ప్రాణాపాయం**
**ప్రయణికుల సాయంతో అంబు లెన్స్ లో తరలింపు,,**



**మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 14** ,అడవిలోకి దూసుకెల్లిన ఇసుకలారీ చెట్టును డికొట్టింది, ఈసంఘటన తాడ్వాయి సమీపంలో చోటుచేసుకుంది. ప్రయణికులు తెలిపిన వివరాలు ఇసుకను తరలించుటకు వాజేడు వైపున వెల్లుతుంది తాడ్వాయి సమీపంలోకి రాగానె ఏటూరునాగారం వైపునుంచి మరొకవాహనం ఎదురుగా వస్తుంది దానిని తప్పించబోయిన ఈలారీ అదుపుతప్పి అడవిలోకి దూసుకెల్లింది, చెట్టుకుడికొని ముందుబాగం నుజ్జునుజ్జైంది, డ్రైవర్ కు గాయాలయ్యాయి, డ్రైవర్ అందులోనె చిక్కుకున్నాడు, ప్రయణికులు గమనించి అడవిలో ఉన్న ఇసుకలారీ వద్దకు వెల్లి అందులో ఇరుకున్న డ్రైవర్ ను బయటకు తీశారు, అంబులెన్స్ ల ములుగు ఆసుపత్రికి పంపించారు. తాడ్వాయి చిన్నబోయినపెల్లి మద్యలో గాని పస్రా తాడ్వాయి మద్యలో గాని లారీలు చెట్లకు డికొన్న సంఘటనలు, బోల్తాపడిన సంఘటనలు తరచుచోటుచేసుకుంటున్నాయి.

## పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలి

హనుమకొండ అశోక జంక్షన్ లో ఎస్ ఎస్ యు భారీ ధర్నా

*అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మంగళవారం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అశోక జంక్షన్ లో విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు పెంచిన ఫీజులు వెంటనే తగ్గించాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు పాత పద్ధతిలోనే ఫీజులు రిజిస్ట్రేషన్ కు 80 రూపాయలు ఇతరాంతర యూనివర్సిటీ ఫీజు లాంటు 1300 రూపాయలు తీసుకోవడం జరిగింది అదేవిధంగా ఇప్పుడు కూడా ఫీజులు వసూలు చేయాలని హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువును అభ్యసిస్తారు కావున వారికి అంత పెద్ద మొత్తమున యూనివర్సిటీ పెంచిన 3250 ఫీజులు కట్టలేని కుటుంబాలు కావున తక్షణమే యూనివర్సిటీ ఫీజులు తగ్గించాలని పెద్ద ఎత్తున విద్యార్థులతో



కలిసి డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల పెద్ద ఎత్తున యూనివర్సిటీ పరిపాలన భవనం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుపల్లి శివకుమార్, కార్యదర్శి ఉల్లే రావుబాన్ని, కాకతీయ డిగ్రీ కాలేజ్ రాజ్ కుమార్, నాగరాజు ,కార్తీక్, శ్రీరామ్, చరణ్, మహేష్ , పవన్ ,సునీల్, శ్రావణ్, యశ్వంత్, గణేష్, శ్రీనాథ్, కీర్తన, లయకరి, ఝాన్సీ, నవ్య ,శృతి, యశ్వంతి ,శాలిని, రవళి, బిందు, తదితరులు పాల్గొన్నారు.





## నేడు హనుమకొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

*అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:నేడు హనుమకొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించ నున్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి తల్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.సీఎం పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## హనుమకొండ విద్యార్థిని అనిశ్రిత రెడ్డికి 2025 నట్వర్క్ గోపికృష్ణ నేషనల్ అవార్డు

*అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండలోని ది టెంపుల్ డాన్స్ సీనియర్ విద్యార్థిని అనిశ్రిత రెడ్డి కుందూరు కి 2025 నట్వర్క్ గోపికృష్ణ నేషనల్ అవార్డు దక్కింది. అక్టోబర్ 2 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు ఛత్తీస్గడ్ రాజధాని అయిన రాయపూర్ లో' అల్ ఇండియా డాన్సర్స్ అసోసియేషన్' వారు మరియు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నృత్య పోటీలు నిర్వహించారు. నృత్యం, అభినయం, క్రియేటివిటీ, ఓన్ కొరియోగ్రాఫిక్ స్కిల్స్ మరియు డాన్స్ సిలబస్ పై పట్టు ఉన్న 28 మంది కళాకారులను సెలెక్ట్ చేసి వారికి వివిధ పరీక్షలు పెట్టి ది బెస్ట్ అవుట్స్టాండింగ్ ఉన్న కళాకారులకు



అతి ప్రతిష్టాత్మకమైన నట్వర్క్ గోపికృష్ణ నేషనల్ అవార్డు 2025 ని ప్రదానం చేశారు. సుమారుగా పది రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో దేశం నలుమూలలనుండి దాదాపుగా 1000 మంది కళాకారులు వివిధ నృత్య రూపకాలతో పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో హనుమకొండ లో ని ది టెంపుల్ డాన్స్ సీనియర్ విద్యార్థిని"అనిశ్రిత రెడ్డి కుందూరు" అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిష్ఠత్మకమున నట్వర్క్ గోపికృష్ణ నేషనల్ అవార్డు 2025 ని కైవసం చేసుకుందని వారి గురువు మరియు దినిపీ ఆఫ్'ది టెంపుల్ డాన్స్" హిమాన్సీ కాట్రగడ్డ తెలిపారు. అంతేకాకుండా తన డాన్స్ స్కూల్ విద్యార్థినులు యూత్ కేటగిరీలో రావుల సాయి సంజన రెడ్డి మొదటి రౌండ్ నుండి సెలెక్ట్ అయి అవుట్స్టాండింగ్ పెర్ఫార్మర్ గా నిలిచి, నట్వర్ గోపీకృష్ణ అవార్డు ఫైనలిస్ట్ గా నిలిచి, నవోదిత్ కళాకార్ అవార్డు అందుకుంది. సీనియర్ విభాగం లో సంజన రెడ్డి సోమిరెడ్డి ద్వితీయ బహుమతి అందుకుంది. మరియు తన సీనియర్ విద్యార్థులు అయిన అనిశ్రిత రెడ్డి కుందూరు, అనన్య రెడ్డి కుందూరు, సాయి సంజన రెడ్డి రావుల, డి. హన్విక, లక్షి ్మ ప్రహర్షితలు సీనియర్ గ్రూప్ విభాగం లో ప్రథమ బహుమతి ని అందుకున్నారు. జూనియర్ విభాగంలో డి. హన్విక, లక్షి ్మ ప్రహర్షిత లు డ్యూయెట్ లో ప్రథమ బహుమతి అందుకున్నారు. సబ్ జూనియర్స్ కేటగిరీలో జే. ఆరాధ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి అవుట్స్టాండింగ్ పెర్ఫార్మర్ అందుకుంది. సబ్ జూనియర్స్ క్యాటగరీలో వరుణిక ప్రథమ బహుమతి తో పాటు'నృత్య కళ శ్రేష్ఠ'అవార్డు అందుకున్నారు.

## వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ గా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

*ప్రభాతవార్త సుబేదారి:*

బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ గా హన్మకొండ కు చెందిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నియమితులయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, జీవో 9 ఆర్డినెన్స్ తో ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అగ్ర కులస్తులు సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించి రిజర్వేషన్లను అడ్డుకుంటూ, అగ్రవర్ణాలు బీసీలకు చేస్తున్న మోసాలను ఎదుర్కొనుటకు



రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఏకమై బీసీ జేఏసీగా ఏర్పడినవి. రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ గా ఆర్ కృష్ణయ్య గారు, వర్కింగ్ చైర్మన్ గా జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు నియమితులయ్యారు. ఈ క్రమంలో గత 20 సం. లుగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో బీసీ ఉద్యమాన్ని తన భుజస్కంధలపై మోసిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ గారిని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ గా నియమిస్తు మంగళవారం బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ లు ఉత్తర్వులు జారీ చేశారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర బీసీ జేఏసీ వైస్ చైర్మన్ వి. నారగోని, రాష్ట్ర బీసీ జేఏసీ కో చైర్మన్లు రాజారామ్ యాదవ్, దాసు సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ గార్లకు ధన్యవాదములు తెలిపారు.

## పార్టీ బలోపేతానికే సృజన్ అభియాన్ ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్

*పరకాల, అక్టోబర్ 14 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన కార్యవర్గాన్ని సిద్ధం చేసేందుకు కార్యకర్తలు నాయకులుబాధ్యతయుతంగా పనిచేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య నుండి, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్న నాయకులను నియమించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష ్యమన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లను పరిశీలనకు ఏఐసీసీకి పంపుతామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎన్నికతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రియస్వామ్యం మరింత బలపడుతుందని తెలిపారు. నిజమైన ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల అభిప్రాయం, అంగీకారంతోనే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు ఎంపిక చేస్తామని తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ఖి కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు,పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని అన్నారు.ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు.కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్, దుర్గం భాస్కర్,మసూద్,రేణుక, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ మారనున్న స్థానిక ఎన్నికల రిజర్వేషన్లుఆశావావులకు చుక్కెదురు

*( పరకాల ప్రభాత వార్త )*

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించింది.ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల అధికారులు నామినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో నామినేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు పలువురికి కలిసి రావడంతో పోటీకి సిద్ధమయ్యారు. కోర్టు విధించిన స్టేతో గ్రామాలలో ఎన్నికల సందడి తగ్గిపోయింది. అంతేకాకుండా ఆశావాహులకు చుక్కెదురైంది. మళ్లీ రిజర్వేషన్లను మార్చి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో కొందరికి కలిసి రాకపోవడంతో మళ్లీ ప్రకటించే రిజర్వేషన్లలో తమకు అనుకూలంగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తమవుతున్నాయి. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం పట్ల బీసీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీలను రాజకీయంగా ఎదగకుండా అడ్డుకోవడానికి అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తు తం పరకాల డివిజన్ వ్యాప్తంగా ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లు తగ్గే అవకాశం కనిపిస్తున్నాయి. అందరి దృష్టి మళ్లీ రిజర్వేషన్లపై పడింది కొత్త రిజర్వేషన్ల అనంతరం ఎన్నికల షెడ్యూలు మళ్లీ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో వేడివేడిగా ఉన్న ఎన్నికల సందడి ఒక్కసారి చల్లబడిపోయింది.

## 13 న మహా రుద్ర యాగం

*పరకాల అక్టోబర్ 14 (ప్రభాత వార్త )*

లోక కల్యానార్థం కార్తిక పర్వదినాల సందర్భంగా మహా శివునికి ప్రీతికరమైన మహా రుద్రయాగం కనుల పండుగ నిర్వహించనున్నట్లు పండితులు కోమళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ తెలిపారు. పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 3న మహా రుద్రయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం యాగశాల నిర్మాణం, యాగకుండముల నిర్మాణాలను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వరఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ధర్మకర్త మండలి సభ్యులు గోవింద సంధ్య,సత్యనారాయణ. ఆకుతోట రవి. మహా రుద్రయాద కమిటీ కన్వీనర్ గండె రవి, కో కన్వీనర్ ఆముదాలపల్లి అశోక్, అధ్యక్షుడు ఎర్రం లక్ష ్మణ్, ఆర్థిక కార్యదర్శి భద్రయ్య,సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ ను పరామర్శించిన మేయర్

**కార్పొరేటర్ భర్త హఠాన్మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ అక్టోబర్14 ప్రభాతవార్త

బల్దియా పరిధి 8 వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ బైరి లక్ష్మీ ్మ భర్త బైరి సాంబయ్య హఠాన్మరణం పట్ల నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం హన్మకొండ లోని కుమార్ పల్లి మార్కెట్ ప్రాంతంలో వారి స్వగృహానికి వెళ్ళిన మేయర్ కార్పొరేటర్ భర్త పార్థివ దేహం పై పూలమాల ఉంచి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేటర్ భర్త ఆకస్మిక మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆ భగవంతుడు వారి కుటుంబసభ్యులకు మనో నిబ్బరాన్ని ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు పల్లం పద్మ గుండు చందన గురుమూర్తి శివ కుమార్ తదితరులు ఉన్నారు.



## ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతం గా కొనసాగాలి

**ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో వాటర్ సర్వీసింగ్ పాయింట్ ల ఏర్పాటు**

**పోతన నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను సందర్శించిన మేయర్**

వరంగల్ సిటీ అక్టోబర్ 14 ప్రభాతవార్త



ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతంగా కొనసాగాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. వరంగల్ పరిధి పోతన నగర్ లో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స ఫర్ స్టేషన్ ను మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. నిర్వహణ సిబ్బంది పనితీరును క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణలో ప్లాంటేషన్ కోసం చుట్టూ వదిలిపెట్టిన స్థలంలో మొక్కలు నాటడానికి వెంటనే టెండర్ ఆహ్వానించి ప్లాంటేషన్ చేపట్టేలా చూడాలని అన్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ లో లీచెట్ అనేది నిలువ ఉండకుండా డ్రైన్ ద్వారా వెళ్ళి స్టోర్ పాయింట్ లోకి చేరుకునే విధం గా ఏర్పాటు ఉండాలని అన్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ చెత్త తో కూడిన డంప్ యార్డ్ లాగా ఉండకుండా ఎప్పటికపుడు ఆవరణ ను శుభ్రం చేస్తూ పరిశుభ్రం గా ఉండేలా చూడాలన్నారు. సమయ నిర్వహణను పాటిస్తూ స్వచ్ఛ ఆటో ల ద్వారా వచ్చే చెత్త ను ఎప్పటికపుడు డంప్ యార్డుకు తరలించాలని సూచించారు. చెత్త అందజేసిన అనంతరం వాహనాలు సర్వీసింగ్ చేసుకోని వెళ్ళేలా చూడాలని తెలిపారు. ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది మాస్క్ లు గ్లౌజులు తప్పని సరిగా ధరించాలని వాహనాలకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే డ్రైవర్ లు వాటిని సరిచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ లు నరేష్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ సాగర్ 2 దశకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

**ఎం సి పి ఐ ( యు ) గీసుకొండ మండల కమిటీ**

గీసుకొండ,ప్రభాతవార్త




ఎంసిపిఐ ( యు ) గీసుకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో (శ్రీరామ్ సాగర్ కెనాల్ ) గీసుకొండ వద్ద "మహాధర్నా" కార్యక్రమం చేపట్టారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశకు తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాటయోధుడు మాజీ ఎంపీ ఎం సి పి ఐ (యు ) పోలిట్ బ్యూరో సభ్యుడు,అమరజీవి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ( బి. ఎన్. రెడ్డి) గారి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు (1410 2025) గీసుకొండ కెనాల్ లోకి దిగి మహా ధర్నా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాటి వీర తెలంగాణ రైతాంగ, సాయుధ పోరావీట మొదలైనప్పుడు బి.యన్.రెడ్డి దానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించి ఖిదున్నేవాడికే భూమిఖి అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర ఉంది. అదే కాకుండా అక్కడి ప్రజలలో సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం కలిగించారు. పార్లమెంటులో, ప్రజా క్షేత్రంలో గోదావరి జలాలను వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎగువ ప్రాంతాల్లో దాదాపు 30 మండలాల్లో 4 లక్షల 30 వేల ఎకరాల కు తరలించడమే కాకుండా సాగునీరు, త్రాగునీరు సమస్య కూడా తీరుతుంది అని, ముఖ్యంగా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతంలో గోదావరి జలాలే పంటలకు ఆధారం లేకపోతే ఆ ప్రాంతమంతా "ఎడారిమయం "అవుతుంది అని దీనిపై దశలవారీగా చట్టసభల్లో పోరాడి సాధించారు. వీరు (మే 9 2008) రోజున అమరత్వం పొందారు. వారి సంతాప సభకు హాజరైన నాటి మంత్రులు జానారెడ్డి స్వయంగా ఎస్సారెస్పీ 2 దశకు బి.ఎన్.రెడ్డి గారి పేరు పెడదాం అని వెలిబుచ్చారు. గత ప్రభుత్వం దీనిని తుంగలో తొక్కిన విధంగా దాటవేశారు. నేడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖిరామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఖి మరణించగా వారి పేరును ఎస్ఆర్ఎస్ రెండవ దశకు పెట్టాలని ప్రకటించడం జరిగింది. కానీ గోదావరి జలాల సాధనలో ప్రాముఖ్యత లేని వారి పేరు పెట్టడం చరిత్రను వక్రీకరించడమే అవుతుంది. కావున ముఖ్యమంత్రి నిన్న సూర్యపేట లో చేసిన ప్రకటనను వెనుకకు తీసుకొని "కామ్రేడ్ బి.ఎన్ రెడ్డి "గారి పేరు పెట్టాలని ఎం సి పి ఐ( యు ) గీసుకొండ మండల కార్యదర్శి ఖికనకం సంధ్యఖి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఖిగూడ సురేష్ ఖి గ్రామ కార్యదర్శి పులి చేరి సుధాకర్, చిర్ర సారయ్య, పెండ్యాల మల్లయ్య, యమున, వీరలక్ష్మి ్మ, సౌందర్య, రాజమ్మ, భూలక్ష్మి ్మ,అరుణ,ఎండి. ఖలీల్,కుమారస్వామి, నరసయ్యలు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఏఐసీసీ ప్రతినిధిని కలిసిన రాజనాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికోసం దరఖాస్తు

వరంగల్ సిటీ అక్టోబర్14 ప్రభాతవార్తా



రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాల కోసం పంపిన పరిశీలకుడు ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయక్ ను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి మాట్లాడుతూ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల రాజకీయ నేపథ్యంలో ప్రజలకు పార్టీకి ఎంతో సేవా చేసానని అన్నారు. అన్ని వర్గాల నేతలతో రాష్ట్ర కేంద్రం నాయకులతో సంబంధాలు తనకు అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పరంగా సామాజిక దృష్ట్యా ఎన్నో సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకు వెల్లే విధంగా కృషి చేసానని అన్నారు. దీన్ని స్పందించిన ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించారని పార్టీ తమకు న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పూలపాకవరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోలో విజయ్. పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి

వరంగల్ సిటీ అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఇల్లు ఇల్లాలు ఆహ్లాధ కరమైన వాతావరణంలో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన ఆహరం సాధ్యం అవుతుందని ఐ సి డి ఎస్ వరంగల్ ప్రాజెక్ట్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి అన్నారు. మంగళవారం 41 డివిజన్ శంభోనిపేట 2 చైతన్య నగర్ అంగన్వాడి కేంద్రంలో 2025 సందర్భంగా తల్లులకు ఆరోగ్యకరమైన వంటలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శ్రీమతి బత్తిని రమాదేవి మాట్లాడుతూ పోషణ మాసం 2025 సందర్భంగా తల్లులకు ఆరోగ్యకరమైన వంటలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని మందులు లేని కూరగాయలను పెంచుకొని ఆర్నోగ్య కాపాడుకోవాలని తెలిపారు. యుక్త వయసు బాలికలు మహిళలు రక్తహీనత నివారణకు బెల్లము నువ్వులు పాలు గుడ్లు ఆకుకూరలు ఎక్కువ తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంసీ కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్లు ప్రమీల సుజాత ఆయాలు రమ సుజాత ఆశా కావ్య తల్లులు పిల్లలు పాల్గొన్నారు



## భవన నిర్మాణం పనులు పరిశీలించిన కలెక్టర్

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*
జనగామ మండలం పెంబర్తి గ్రామంవద్ద రూ.5కోట్లతో నిర్మిస్తున్న ఇందిర మహిళాశక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని, జాప్యం తగదన్నారు. పనులు నాణ్యతాపరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ ఉన్నారు.



## బడుల తనిఖీకి ఉపాధ్యాయులా..!

**- ఉత్తర్వులు ఇవ్వడం సరికాదు**

**- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు**

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*
పాఠశాలల నిరంతరం తనిఖీలకోసం ప్రభుత్వం పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులచే కమిటీ ఏర్పాటు కొరకు ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని, తనిఖీలకోసం మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడం సరైన పరిష్కారమని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు తెలిపారు. జిల్లాకేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని 270ప్రాథమిక పాఠశాలలకు ప్రతీటీం లో ముగ్గురు సభ్యుల చొప్పున మూడు టీంలను 64 ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రతి టీంలో ముగ్గురు సభ్యుల చొప్పున ఒక్క టీం 103ఉన్నత పాఠశాలల తనిఖీ కొరకు ప్రతి టీంలో 9మంది సభ్యులతో రెండు టీంలను ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీచేశారన్నారు. జిల్లాలో మొత్తం తనిఖీల పేరుమీద 30మంది ఉపాధ్యాయులు ఈ విద్యాసంవత్సరం మొత్తం వారు పనిచేస్తున్న పాఠశాలలకు దూరం కానున్నారు. వీరిస్థానంలో అదనంగా ఉన్న పాఠశాలల నుండి సర్దుబాటు చేయమని ఉత్తర్వులలో పేర్కొన్నారు. కానీ వాస్తవం ఏమంటే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటినుండి ఏవో కారణాలతో విద్యా కార్యక్రమాలు కుంటుపడుతూనే ఉన్నాయని, ఒకవైపు వృత్తి పరమైన ట్రైనింగ్స్, స్థానికసంస్థల ఎన్నికల కొరకు ట్రైనింగ్స్, ప్రమోషన్స్ పేరుతో కొన్నిరోజులు ఇలా పాఠశాలలు విద్యాబోధన జరగకుండా అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ప్రమోషన్స్ కారణంగా ఏర్పడిన ఖాళీలను ఇప్పటి వరకు సర్దుబాటు ద్వారా కూడా భర్తీ చెయ్యలేదని, చాలా ప్రాథమిక , కొన్ని హైస్కూల్స్ లో ఉపాధ్యాయుల కొరత ఉన్నదన్నారు. ఇది చాలదన్నట్టు ఇప్పుడు ఉపాధ్యాయులతో టీంలు ఏర్పాటు చేయడమంటే మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టుగా ఉందని, పాఠశాలల తనిఖీ చేపట్టడం తప్పుకాదని, దానికి ఎంచుకున్న విధానం సరికాదని, తాత్కాలిక ఏర్పాట్ల కన్నా శాశ్వత ఏర్పాట్లు చేయాలని, దానికి గాను ఉపాధ్యాయులకు పధోన్నతులు ఇచ్చి మండల విద్యాశాఖాధికారి పోస్టులు భర్తీచేయాలని, ప్రతీమండలానికి ఇద్దరు ఎంఈఓలను ఒకరిని విద్యాకార్యక్రమాలకు, మరొకరిని పరిపాలనాకరమైన కార్యక్రమాల అమలు కొరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులచే పాఠశాలల తనిఖీ ఎంతమాత్రం సరికాదని, వెంటనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.




## ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో...

**ఏపీఆర్వో-ఫొటోగ్రాఫర్‌లకు దరఖాస్తుల ఆహ్వానం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ జిల్లాకేంద్రంలోని సమాచార, పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్(ఎపీఆర్వో), ఫొటోగ్రాఫర్‌గా ఆరు నెలల పాటు (మార్చి 31, 2026)పని చేసేందుకు అర్హతగల వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌కి జర్నలిజంలో ప్రభుత్వ గుర్తింపుసంస్థల నుండి పొందిన డిగ్రీ లేదా జర్నలిజంలో డిప్లమాచేసి ఉండడంతోపాటు, ప్రభుత్వ కార్యక్రమాల కవరేజ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబందించి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పాత్ర మొదలగు అంశాలమీద అవగాహన కలిగి ఉండాలని, అటువంటి వారి అనుభవానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఫోటోగ్రాఫర్‌కి సంబందించి, ప్రభుత్వ గుర్తింపుసంస్థల నుండి పొందిన డిగ్రీతోపాటు జర్నలిజంలో, ఫోటోగ్రాఫిలో డిప్లమా ఉండాలని, టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫి విషయంలో సాంకేతికంగా అన్నిఅంశాలమీద పట్టుసాధించి ప్రభుత్వ కార్యక్రమాలఫోటో కవరేజ్, సంక్షేమ పథకాలకు సంబందించి డాక్యుమెంటరీ తీసేలా పరిజ్ఞానం కలిగిఉండి ఫోటోగ్రాఫర్‌గా వారికి ఉన్న అనుభవాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటామన్నారు. అత్యధికంగా ఎవరికైతే ఉన్నతమైన అర్హతలు, ఎక్కువకాలం పని చేసిన అనుభవం ఉంటుందో వారినే పరిగణలోకి తీసుకుంటామన్నారు. అంతే కాకుండా దరఖాస్తులు సమర్పించే అభ్యర్థులకు ఉన్న అనుభవంమీద లిఖిత పూర్వక పరీక్షను కూడా నిర్వహించి సెలక్షన్ కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించాకనే ఔట్‌సోర్స్ పోస్టులకు తగిన అభ్యర్థులను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 15నుండి 17వ తేదీ లోగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ప్రజా ప్రభుత్వం ద్వారానే రైతులకు మేలు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*
ప్రజా ప్రభుత్వం ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రజాప్రభుత్వం ఆధ్వర్యంలో చీటకోడూరు, శామీర్‌పేట ఐకేపీ సెంటర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జరిగిన కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, అదేవిధంగా రైతులు తమ ధాన్యంను అరబెట్టుకొని సెంటర్‌కి వచ్చే ముందు తగు నాణ్యతలు పాటించాలని ఏ-గ్రేడ్ వడ్లకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర 2389, సాధారణ రకం వడ్లుకు రూ.2369లకే వడ్లు విక్రయించాలన్నారు. అలాగ రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏడీఈ అపర్ణ, ఏపీఎం శంకరయ్య, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, తోటకూరి రమేష్ యాదవ్, బండ కుమార్, నాగబండి రవీందర్, పర్ష సిద్దేశ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, రైతుసంఘం నాయకులు చందునాయక్, బీరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



## నర్మెట మండల గ్రామపంచాయతీ నూతన కమిటీ

*నర్మెట, అక్టోబరు 14 ప్రభాతవార్త :*



నర్మెట గ్రామ పంచాయతీ సిబ్బంది మండల నూతన కమిటీని జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం నూతన మండల గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షుడిగా చిర్రా వెంకట్‌రెడ్డి, నర్మెట్ట ఉపాధ్యక్షుడిగా కుంటి ఎల్లయ్య, అమ్మపురం కార్యదర్శులుగా కొలెపాక రమేష్, నర్మెట్ట వేల్పుల ఆంజనేయులు, వెల్దండ సహాయ కార్యదర్శిగా, గొల్లపల్లి రమేష్, హనుమంతపురం కమిటీ సభ్యులుగా గాదర పద్మ, గోల్కొండ మల్లయ్య,



లింగాలవిజయ్, ఇస్లావత్ రామకృష్ణ, కోలాపురి విజయ్, గాదెర రత్నం, మెతుకు సత్తయ్య, శ్రీను, రాజమణి, పుట్ట నరసింహులు తదితరులు ఎన్నికయ్యారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ...

*తొర్రూరు అక్టోబర్ 14 ప్రభాతవా*
ల్తయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో బియ్యం నిత్యవసర సరుకులు, ఖానాపురం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు, కుమ్మరి కుంట్ల పాఠశాలలో బ్యాగ్స్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, హమాలి కూలీలకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అంబేద్కర్ క్రాస్ రోడ్డులో అన్న ప్రసాద వితరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద, మందుల పంపిణీ చేసి డాక్టర్లను సన్మానం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రామ నరసయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధుల జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ వెంకటరెడ్డి, లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, ఆర్ సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగల ముఠా అరెస్టు

**-నిందితులను రిమాండ్‌కు తరలింపు**

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

నర్సంపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులు గల ముఠాను నర్సంపేట పోలీసులు అరెస్టు చేసినట్లు నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. వారి వద్ద నుండి 2.2 తులాల బంగారం, 38 తులాల వెండి, ఐదు సెల్ ఫోన్లు, ఒక ఆటో, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ. ఇమ్రాన్ అనే వ్యక్తి అతని స్నేహితుడు అదే జిల్లాకు ఆర్టీసీ కాలనికి చెందిన మాదాసు నవీన్‌తో దొంగతనాలకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో వారికి అండగా ఉండేందుకు గాను నవీన్ భార్య మాదాసు భార్గవితో పాటు ఆమె బంధువులైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బత్తుల రాజేశ్వరి, అదే జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం కొండ్రెగూడెం గ్రామానికి చెందిన కుంజా విజయ ఇద్దరు అక్కలతో ఒక గ్రూప్‌గా ఏర్పడిన ఈ ఐదుగురు నిందితులు తాళంవేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఏసీపీ తెలిపారు. వీరిలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ.




ఇమ్రాన్ సూత్రధారి కాగా, అదే జిల్లాకు ఆర్టీసీ కాలానికి చెందిన మాదాసు భార్గవి, నవీన్ లు అతనితో చేతులు కలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బత్తుల రాజేశ్వరి, కుంజా విజయతో కలిసి రాత్రిళ్ళు దొంగతనాలకు పాల్పడ్డారు. నర్సంపేట డివిజన్ లో ఆగస్టు నెలలో ఖానాపురం మండలం బుధరావుపేటలో సెప్టెంబర్ నెలలో నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో గల ఓ నగల షాపులో దొంగతననానికి పాల్పడినట్లు గుర్తించారు. మరో రెండు దొంగతనాలు మహబూబాబాద్ పట్టణంలో చేసినట్లు గుర్తించారు. దొంగతనాల్లో దోచుకున్న సొమ్ములో కొంత మేరకు అవసరానికి వాడుకున్నట్లు, మరికొంత ఆటో, ద్విచక్ర వాహనం కొనడానికి వాడుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వాటిలో 2 తులాల 2 గ్రాముల బంగారం, 38 తులాల వెండి వీటి విలువ రూ.4 లక్షల 30వేలుగా పోలీసులు నిర్ధారించారు. వీటిలో 2 లక్షల 70 వేల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ . లక్షా ముప్పై వేలు రికవరీ చేసినట్లు స్పష్టం చేశారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు. ఐతే ఈ ముఠా దొంగతనాలకు పాల్పడే ముందు ఎండి ఇమ్రాన్ ముద్దాయి మహమ్మద్ ఇమ్రాన్ అలియాస్ ఇమాం తన ద్విచక్ర వాహనంపై పగలు పూట రెక్కీ నిర్వహిస్తాడు. రాత్రి ఐదుగురు ముఠా సభ్యులు తాళంవేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసే ముందు సెకండ్ షో సినిమా చూస్తారు. అనంతరం ఇండ్లల్లో చొరబడి దొంగతనాలకు పల్పడుతున్నట్లు తెలిపారు. పలు ఫిర్యాదుల మేరకు సీసీ కెమెరాలు సహకారంతో నిదితులను అరెస్టు చేసి విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. బంగారం, వెండి ఆభరణాలతో తో ఐదు సెల్ ఫోన్లు, ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఏసిపి రవీందర్ రెడ్డి వివరించారు. ఈ మీడియా సమావేశంలో నర్సంపేట టౌన్ ఎస్సై రవికుమార్, రూరల్ ఎస్సై అరుణ్ కుమార్, నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ ఖాజం అలీ, నాగరాజు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.




## బుట్టెంగారి మాధవరెడ్డి వాఖ్యలను ఖండించిన బీసీ సంఘం నాయకులు

**-బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింత కింది కుమారస్వామి**

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



బీసీలపై అనుచిత, అవమానకరంగా వాఖ్యలు చేసిన బుట్టం మాధవరెడ్డి వాఖ్యలను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ బిసి నాయకుడైన మా రెడ్ల వ్యాపారులు రెడ్ల నాయకుల వద్ద డబ్బులు అడుక్కోకుండా సంస్థలు నడుపుతారా అని ప్రశ్నించడాన్ని మాధవరెడ్డి అగ్రకుల అహంకారాన్ని సూచిస్తున్నదని అన్నారు. బీసీలను తామే చేరదీశామని కానీ ఇలాంటి చీడపురుగులు ఉంటాయని ఆలోచించలేదని వ్యాఖ్యలు చేయడం బీసీ సమాజం బీసీ సంఘాలు బీసీ నేతలు బిసి ఓటర్లు ఆలోచించుకోవాలని, బీసీ సమాజానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వాస్తవానికి సమాజంలో 60శాతంగా ఉన్న బీసీలు లేకుండా సమాజ మనుగడే లేదన్నారు. ఈ అగ్ర కులాల వారి భూములలో కంపెనీలలో బహుజనులు తరతరాలుగా వెట్టిచాకిరి చేయడమే కాకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారు శ్రమ దోపిడి ద్వారానే అగ్రకులాల పెట్టుబడుదారులకు సంపద పోగుపడుతుందన్నారు. బీసీలు లేకపోతే సమాజ గమనం కుంటు పడుతుందనే సోయి కూడా అగ్రకులాలలోని కొందరు అహంకారులకు లేదన్నారు. వీళ్ళ నాయకత్వంలో ఉన్న రాజకీయ పార్టీల జెండాలు మోస్తూ వీరి బిడ్డల భవిష్యత్తును కూడా మోస్తూ వీరికి ఓట్లు వేస్తూ పన్నులు కడుతూ బీసీల పన్నులకుప్ప మీద కూర్చొని మెక్కడానికి అలవాటుపడ్డ అగ్రకులాలు బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇకనుంచి బీసీలు సోయి తెచ్చుకొని రాజకీయ రంగంలో సంపదలో సామాజికంగా బీసీల వాటా బీసీలు పొందడానికి అగ్రకుల పార్టీల జెండాలన్నీ పక్కకు పెట్టి ఏకం కావాలని బీసీ సంఘాలకు బీసీ సంఘాల నేతలకు అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులకు బీసీ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు రెడ్డి జాగృతి నాయకుడైన బుట్టెం మాధవరెడ్డి ఒక రాజకీయ టెర్రరిస్టుగా మాట్లాడటాన్ని బీసీలను అవమానించడాన్ని ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో ఈ శాఖలో సాధన సమితి మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్, మండల నాయకులు కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మహోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మంగళవారం పోషణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లిపాలే తాగించాలని ఆపై పౌష్టికాహారాన్ని అందించడం ఎంతో మంచిదన్నారు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలు సమపాళ్లలో ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా



ఉంటారన్నారు. ఏమాత్రం ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అంగన్వాడీ టీచర్ కుందరాహలేవార్, హెచ్ఎం శ్రీనివాస్, ఆయా, బాలింతలు, గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా మత్తుపదార్థాల నివారిద్దాం

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం 1908 కి ఇవ్వాలి. అదేవిధంగా అన్ని వయసుల వారు పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా ప్రోత్సహించాలని డా.శవణ్, ఐకెపీ ఏపీఎం ఝాన్సీ, మహిళా బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరిలు అన్నారు. మంగళవారం పోషణ మాసం సందర్భంగా నర్సంపేట 2అంగన్వాడి కేంద్ర పరిధిలోని పాఖాల మహిళా బ్యాంకులో పోషణ సంబరాలు, నషా ముక్త భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటల ద్వారా పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు కలిగిస్తున్నారని, అంగన్వాడీ



కేంద్రంలోని సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి యువతే రేపటి బంగారు భవిష్యత్తుకు మూలం .అలాంటిది నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై వ్యక్తిగత ఆనందంతో పాటు ఈజీ మనీకి అలవాటు పడ్డారని, దీనివల్ల సమాజం మొత్తం పెడదోవ పడుతుందని దీనిని నివారించడానికి ప్రతి తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి పెట్టి పిల్లల ప్రవర్తనలో మార్పులు కలిగి ఉన్నట్లయితే వారిని మార్చే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని రాజమణి ఆదేశాలతో మహిళా సాధికారత కేంద్రం తరఫున జిల్లా కోఆర్డినేటర్ పావని డ్రగ్స్ పై ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంకు లీగల్ అడ్వైజర్ పెండెం శివానంద్ చట్టాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ మాధవి , అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గొర్రె రాధ ,తివిలీ సునీత, ఆశా మంజుల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి పద్మ, కీసరి విజయ, రంజిత్, అంగన్వాడి మండల అధ్యక్షురాలు దాసరి రమాదేవి, మండల పరిధిలోని టీచర్లు, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరెడ్డిని పరామర్శించిన సిటిజన్ ఫోరం బాధ్యులు

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని హనుమకొండ లోని ఆయన స్వగృహంలో నర్సంపేట సిటిజన్ ఫోరం బాధ్యులు పరామర్శించారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మా కొద్దిరోజుల క్రితం మృతి చెందగా నర్సంపేట సిటిజన్స్ ఫోరం బాధ్యులు డాక్టర్ జేయుదు, డాక్టర్ పెండెం భాస్కర్, చెరుకుపల్లి గోపాల్ రెడ్డి , నర్సంపేట జిల్లా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రముఖ న్యాయవాది కోడెం శ్రీధర్, సీనియర్ జర్నలిస్టులు కుండె సురేష్, రడం శ్రీనివాస్, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ రాహుల్ వర్మ కాంతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డిని పరామర్శించారు.

జయశంకర్ వార్త

# ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

భూపాలపల్లి లోని మంజూరు నగర్ ఏరియా ఆసుపత్రిని మంగళవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య సందర్శించి సిబ్బంది, కార్మికులను కలుసుకొని వాళ్ల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే కార్మికులకు సరైన డాక్టర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లు ఉండడం లేదని 26 మంది డాక్టర్ లకు గానూ 12 మందే డాక్టర్ లు ఉండడం వలన ఉన్న డాక్టర్ లకు కూడా పని భారం తప్పడం లేదు. చివరకు మహిళా సమస్యల గురించి మహిళా గైనకాలజిస్ట్ కూడా




లేరని, కొందరు ఉన్న డాక్టర్ లను వారిని ఉన్నత చదువుల కొరకు పంపడం వల్ల సరిపడినంత డాక్టర్ లేకపోవడం వల్ల చికిత్స కోసం వస్తున్న కార్మిక కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు . అందరూ స్పెషలిస్ట్ డాక్టర్లు లేకపోవడం వలన స్పెసిలిస్ట చికిత్స కోసం హైదరాబాద్ రెఫరల్ చేయాల్సి వస్తుంది. అంతేకాక పనిచేస్తున్న సిబ్బంది కొరకు వేరువేరుగా రెస్ట్ రూములు కావాలని, మరియు వాష్ రూమ్లు సక్రమంగా నిర్వహించాలని, దీర్ఘ కాలిక జబ్బులకు మందులను 15 రోజులకే ఇవ్వడం వలన ఇబ్బంది కలుగుతుందని నెల రోజులకు సరిపడా మందులు ఇవ్వాలని, హెపటైటిస్ పాజిటివ్ వ్యాక్సిన్ సమయానికి అందజేయాలని, ప్లే డే రోజున సరిపడిన సిబ్బందిని కేటాయించడం లేదని, ఎస్కార్ట్ వెళ్తున్న ఉద్యోగులకు వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# లక్ష్యసాధనలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలి

## ఉపరితల గనిని పరిశీలించిన డైరెక్టర్

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నిర్దేశిత లక్ష్యమును సాధించుటకు ప్రతి ఒక్కరు చేయాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కే వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ సి అండ్ ఎండి ఆధ్వర్యంలో ఓబిఆర్ కాంట్రాక్టర్లు మరియు డైరెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కె. వెంకటేశ్వర్లు భూపాలపల్లి ఏరియా నుండి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు వెంకటేశ్వర్లూ భూపాలపల్లి ఏరియాలో పర్యటించి ఉపరితల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి శ్యామ్ సుందర్, మేనేజర్ రామకాంత్ , సీఎం ఓ ఏ ఐ అధ్యక్షుడు నజీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.సందర్శన సందర్భంగా ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితులు, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న సవాళ్లను ఆయన వివరంగా సమీక్షి ంచారు. వర్షాల కారణంగా గనిలో నిల్వవున్న నీటిని తక్షణమే తొలగించి ఉత్పత్తి కార్యకలాపాలను వేగంగా



పునరుద్ధరించాలంటూ సూచించారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, సమర్థ వంతమైన ఉత్పత్తి కొనసాగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం కె. వెంకటేశ్వర్లూ భూపాలపల్లి ఏరియాలోని విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, మరియు మిషినరీ సదుపాయాలపై సమీక్ష చేపట్టారు. యంత్రపరికరాలు, ఎలక్ట్రికల్ మెషినరీ, సర్వీస్ మరియు మైనింగ్ పరికరాల వినియోగం, నిర్వహణ అంశాలపై చర్చించి, అవసరమైన సాంకేతిక అభివృద్ధి చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లూ మాట్లాడుతూ “ప్రతీ ఏరియా మరియు ప్రాజెక్ట్ స్థాయిలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరూ సమన్వయంతో పని చేయాలి. భద్రతతో కూడిన ఉత్పత్తి సంస్థ అభివృద్ధికి మూలస్తంభం. ప్రతి ఒక్కరి సమష్టి కృషితోనే సింగరేణి మరింత ముందుకు సాగుతుంది” అని పేర్కొన్నారు. అంతేకాక, సాంకేతిక ఆధునీకరణ, సమర్థ వంతమైన మానవ వనరుల వినియోగం, మరియు యంత్రపరికరాల సద్వినియోగం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమని ఆయన హితవు పలికారు.

# ఆ రెండు సంఘాల మూలంగానే బోనస్ చెల్లించడంలో జాప్యం

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

సింగరేణి బొగ్గు గని కార్మికులు దీపావళి పండుగ ముందు ఆనందం పంచుకోవాల్సిన ఈ సమయంలో సింగరేణి యాజమాన్యం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా నిరక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తెలంగాణ బొగ్గు గని కర్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ఇంకా వారం రోజులు కూడా లేనప్పటికి దీపావళి బోనస్ సర్క్యులర్ ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఇది సింగరేణి కార్మికుల కుటుంబాల పండుగ వాతావరణాన్ని ఆనందంగా జరుపకోవడం జరిగేలాలేదని బాధపడుతున్నారు అని, టీబీజీకేఎస్ భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ రెడ్డి అన్నారు:“సంస్థకు వెన్నెముకలైన కార్మికులు ఏడాది పొడవునా చెమటోడ్చి కంపెనీలో పనిచేస్తున్నారు. పండుగ వేళల్లో వారికి బోనస్ ఇవ్వడం యాజమాన్య నిరక్ష్యంల్లో వ్యవహారిస్తున్నారని. ఇప్పటికీ బోనస్ చెల్లించకపోవడం సింగరేణి చరిత్రలో శోచనీయం. వెంటనే పి.ఎల్.ఆర్ బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఊరుకునేదిలేదని ఇది కేవలం ఆర్థిక విషయమే కాదు, కార్మికుల గౌరవాన్ని దెబ్బతీయడమే అని, వారన్నారు. అదేవిధంగా, గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం డిసెంబర్ 27తో తమ కాలపరిమితి ముగియబోతోందని గుర్తుచేస్తూ,“వీళ్ళు గతంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదని కార్మికుల సంక్షేమం, స్వంతింటి పథకం, 250 గజాల స్థలం, 20 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం,హక్కులు, భద్రత, ప్రమోషన్లు వంటి అంశాలపై ఎటువంటి ప్రయత్నం చేయలేదని, కార్మికులను మోసం చేసి తమ కుర్చీలు కాపాడుకునే దిశగా మాత్రమే వారు వ్యవహరిస్తున్నారు ” అని వారు ఆరోపించారు. శిక్షణ పూర్తిచేసుకున్న మాజీ కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ఇప్పటికే వైద్య పరీక్షలు పూర్తయిన పిల్లలకు వెంటనే వీటీసీ లెటర్లు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. “కార్మికుల పిల్లలు నెలల తరబడి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారు.వారి భవిష్యత్తును చీకటిలోకి నెట్టకూడదు” అని వారు గుర్తింపు సంఘం కొత్త హక్కులను తేవాడేమో కానీ ఉన్న హక్కును మెడికల్ బోర్డుని పొడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. టీబీజీకెఎస్ సంఘం ప్రభుత్వానికి, యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలపై కార్మికుల ప్రతి గడప గడపకు వారు కార్మికులకు చేసిన అన్యాయంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తెలియజేస్తామన్నారు:“కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు, ధర్నాలు, ర్యాలీలు చేపట్టి, అవసరమైతే పూర్తి స్థాయి సమ్మె దాకా వెళ్తామని. కార్మికుల హక్కుల కోసం చివరి ఊపిరి వరకు పోరాడతామని. సింగరేణి కార్మికుల కష్టానికి గౌరవం రాకపోతే, పండుగలు జరుపుకునే పరిస్థితి ఉండదు,” అని వారు స్పష్టం చేశారు.

# జాగృతి యువత జిల్లా అధ్యక్షులుగా గణేష్

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



తెలంగాణ జాగృతి యువత జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా చీకటి గణేష్ ను నియమిస్తూ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన చీకటి గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ జాగృతిలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన కవిత తెలంగాణ జాగృతి యువత జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఆ నియామకానికి సహకరించిన కల్వకుంట్ల కవిత, జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీనా చారి, యువత రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పలువురికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మంగళవారం పలువురిని పరామర్శించడం జరిగింది. హనుమకొండ సంకీర్తన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిట్యాల మండల వాస్తవ్యులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమణాచారిని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మరి కొంత మందిని పరామర్శించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు కాంతమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని దొంతి మాధవరెడ్డి ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్.సరోజన

**టేకుమట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. మంగళవారం సోమన్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐకెపి ఎపిఎం మంజుల, ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్.సరోజన హాజరై మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పౌష్టి కాహారంతోనే శిశువు ఎదుగుదల సరిగా కొనసాగుతుందని వివరించారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని కిశోర బాలికలు తీసుకోవాలని, తద్వారా బాలికలు ఆరోగ్యవంతంగా ఉండడంతో విద్య రంగంలో అభివృద్ధి చెంది, ఉద్యోగరంగం వైపు ప్రయాణిస్తూ, సమాజ అభివృద్ధికి దోహద పడతారని వారు అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. స్కూల్ టీచర్స్ రాజు ,మానస, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్ రమ, ఎం.ఎస్.కె డిస్ట్రిక్ట్ కోఆర్డినే టర్ అనూష, మమత, ఐకెపి సిసి ఉమ, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, స్వప్న, తిరుమల, భాగ్యలక్ష్మి ్మ, రమ, నిర్మల ,విమల, సుమలత, పాల్గొన్నారు.

# బలపాల పిహెచ్‌సిని తనిఖీ చేసిన డియంహెచ్‌వో

మహబూబాబాద్/కురవి, అక్టోబర్14, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. అవుట్‌పేషంట్ విభాగం పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ వైద్యసిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద, సేవాభావంతో వ్యవహరించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. పిహెచ్‌సి ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, ప్రజారోగ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గార్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: గార్ల మండలంలోని పశువులకు ఈ నెల 15నుండి నవంబర్ 14వరకు నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందని గార్ల పశువైద్యాధికారి డాక్టర్ వి.సురేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న బుద్దారంలో, 17న రాంపురంలో, 19న ముల్కనూరులో, 25న మద్దివంచలో, 28న శేరిపురంలో, 30న చంద్రగిరిలో, 31న గోపాలపురంలో, నవంబర్ 3న పోచారంలో, 6న పుల్లూరులో, 11న గార్ల రెవెన్యూ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భక్తులకు కనువిందుగా వేంకటేశ్వరస్వామి గరుఢ సేవ

గార్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వాసికెక్కిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణం అనంతరం గార్లకు చేరుకున్న స్వామివారికి మంగళవారం సాయంత్రం గరుఢసేవ నిర్వహించారు. అర్చకులు గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, రఘు వెంకటచార్యులు స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరించి రథంపై స్వామివారిని అలంకరించి గోవిందా నామస్మరణల నడుమ మండలకేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా మహిళా భక్తుల కోలాటాలు, డిజె పాటలతో శోభాయాత్ర నిర్వహించారు. అజ్మీర బన్సీలాల్, మాలోతు రాములు నాయక్, పరుచూరి కుటుంబరావు దంపతులు, రమేష్‌బాబు, శ్రీనివాస్ దంపతులు, వేణుమాధవ్ దంపతులు, శ్రీనివాస్ గుప్తా, కనకశేఖరం, సత్యం, కోట వంశస్థులు, వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.



## గార్ల బి.సి టిజెఎసి మండల కమిటీ ఎన్నిక

గార్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండల బి.సి టిజెఎసి కమిటీని స్థానిక వర్తక సంఘం భవన్‌లో మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం మండల కన్వీనర్‌గా సూత్రపు రాజుయాదవ్, కో కన్వీనర్‌లుగా రమేష్‌రెడ్డి, ఉమేష్, రమేష్, విద్యాసాగర్, వీరస్వామి, సంతోష్, రాజేష్, రవీందర్, ఉపేందర్, మహేష్, శ్రీనివాస్, నరేష్, వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా ఉత్తరయ్య, అనంత రాములు, సత్యం, శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర టీజాక్ పిలుపులో భాగంగా ఈ నెల 18న నిర్వహించ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ బంద్‌కు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల జాబితాలో బిసిల కేటాయింపులతో కూడిన లిస్టు ఉండాలని అన్నారు. అనిల్, యాకుబ్‌పాషా, రూపన్ శంకర్, నాని, ఈశ్వర్‌లింగం, నాగరాజు, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్14, ప్రభాతవార్త:



సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇన్‌స్ట్రాగ్రాం, ఫేస్‌బుక్, ట్విట్టర్ ఇతర ఆన్‌లైన్ గేమ్స్, ఓటిపిలు తదితర ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలుచేయాలి

### -ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు

బయ్యారం, అక్టోబర్14, ప్రభాతవార్త: మండలంలో గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయిందని తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి మొక్కజొన్న పంట సాగుచేయగా యూరియా కొరతతో దిగుబడి తగ్గిపోయిందని దిగాలు చెందుతున్న సమయంలో అకాల వర్షం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా అకాల వర్షం రైతాంగానిన తీవ్ర ఆందోళనకు గురిచేసిందని అన్నారు. పంటల భీమా పథకం ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగపడడం లేదని అవి కేవలం కాగితాలకే పరిమితమైందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన, రంగు మారిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని, అలాగే పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## యూరియా కోసం వెళ్తూ గాయపడ్డ బాధితులకు ఆర్థికసాయం

### -బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్

బయ్యారం, అక్టోబర్14, ప్రభాతవార్త:



ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ ఆదేశాల మేరకు గత నెల యూరియా కోసం వెళ్తూ ఆటో బోల్తాపడి గాయపడ్డ బాధితులకు మంగళవారం బిఆర్‌ఎస్ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.2వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గాయపడ్డ మాలోతు మంగమ్మ, మాలోతు లక్ష్మి, వస్య, లక్ష్మి, కిషన్, సారమ్మ, సూరమ్మ, బుచ్చయ్య లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బానోత్ మురళికృష్ణ, గంగుల సత్యనారాయణ, వజ్జ భద్రయ్య, నిమ్మల రామారావు, సాంబయ్య, వెంకన్న, యాకుబ్‌పాషా, పటేల్ లక్ష్మయ్య, లచ్చు, నరేందర్, హతిరాం, సదానందం, రమేష్, మునిందర్, వెంకన్న, రాము, నిలీమ, వెంకన్న, రాము, కలీం, మధు, సక్రు, బిక్షం, శ్రీను, శ్రీకాంత్, రఘు, అశోక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, అక్టోబర్14, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ఇంచార్జ్ ఎంపిడివో దైవదీనం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలువాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం 42మంది లబ్దిదారులకు రూ.13.58లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, వేల్పుల శ్రీనివాస్, సంపత్, పగడాల శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ


చిన్నగూడూరు, అక్టోబర్14, ప్రభాతవార్త: డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ మంగళవారం చిన్నగూడూరు మండలంలోని పలువురిని పరామర్శించారు. ఇటీవల గాడిపల్లి దేవకమ్మ మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా చాట్ల శోభన్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ నాయకులు ఉన్నారు.



# డిసిసి అధ్యక్ష పదవికి నెలకుర్తి నరేష్ రెడ్డి దరఖాస్తు

*నరసింహుల పేట అక్టోబర్ 14 ప్రభాతవార్త*

మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి నరసింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన నెలకుర్తి నరేష్ రెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం అధ్యక్ష పదవి కోసం దరఖాస్తును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్కు దరఖాస్తు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని తాను 2007 సంవత్సరంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ జనరల్ సెక్రెటరీగా 2009లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎల్బీనగర్ సర్కిల్ హైదరాబాద్ 2010లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ హైదరాబాద్ సిటీ 2012లో మహబూబాబాద్ లోకసభ వైస్ ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ 2015 తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ 2017లో పిసిసి మెంబర్ డోర్నకల్ పలు పదవులు చేపట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందని తనకు జిల్లా నుండి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పెద్దలను వేడుకుంటున్నారు.



# విద్యుత్ సమస్య ఉంటే సిబ్బందికి తెలియజేయండి

## ఏఈ పాండు నాయక్

*నరసింహుల పేట అక్టోబర్14 ప్రభాత వార్త*

మండలంలో ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న రైతులు గృహ వినియోగదారులు సమస్యలను తమ సిబ్బందికి తెలియజేయాలని విద్యుత్



శాఖ ఏఈ పాండు నాయక్ అన్నారు మంగళవారం మండలంలోని పకీర తండ గ్రామపంచాయతీ బుడ్డి తండలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలం బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ పంట పొలాల వద్ద విద్యుత్ సమస్య ఉన్న ట్రాన్స్ఫార్ల వైరు తెగుబడిన ఫీజులు పోయిన విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైన్స్పెక్టర్ కిషన్ సిబ్బంది సుధాకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.)

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ పై దాడి హేయమైన చర్య

*ఇనుగుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త*

భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి హేయమైనా చర్య అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న అన్నారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో న్యాయవాది చిత్రపటానికి నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదులు దాడి చేయడం దళితులు వెనుకబడిన వర్గాలపై దాడిగా అభివర్ణించారు దాడి చేసిన న్యాయవాదికి తగిన శిక్ష పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గుజ్జునూరి బాబురావు, బేతమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, సూర్య నాయక్, గండు నాగయ్య, రామన్న నాయక్, మామిడి శోభన్, మాంకాళి సలీం, నాగేల్లి సుధీర్, పప్పుల వెంకన్న, శ్రీకాంత్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అన్నదాతలకు తీరని కష్టాలు యూరియా, నేడు పత్తికి కూలీల కొరత

*ఇనుగుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టించి పంటలు పండించిన రైతన్నలకు అడుగడుగునా కష్టాలు వెంటాడుతున్నాయి గతంలో కురిసిన వర్షాలకే పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లగా ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉరుములు మెరుపులతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపించింది దీంతో పత్తి పంట చేతికి



వచ్చే సమయంలో వర్షాలు పడటంతో పూతరాలిపోవడం పత్తి నాణ్యత తగ్గిపోవడం వంటి సమస్యలతో సతమతమవ్వగా తీరా ఎంతోకొంత చేతికొచ్చిన పంటను ఏరడానికి చూస్తే కూలీల కొరత తీవ్రమైంది ఒక్కొక్క కూలికి 300 నుండి 350 రూపాయలు మరియు ఇతర ప్రాంతాల నుండి తీసుకురావడంతో ఆటో ట్రాలీలల ఛార్జీలు అదనంగా రైతులు వెచ్చించాల్సి వస్తుంది భారీ పెట్టుబడులు పెట్టిన రైతులు పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు రైతన్నలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి ఇదిలా ఉండగా వరి పంట మరో వారం, పది రోజుల్లో పైర్లు కోతకొచ్చే అవకాశం ఉంది దీంతో అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయె ప్రమాదం పొంచి ఉంది యూరియా కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్నా చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సరిగ్గా పంట కోసే సమయంలో వర్ష సూచన రావడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# మహాత్ముడి విగ్రహం చెవులను ధ్వంసం చేసిన దుండగులు

## మద్యం ప్రియులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

*ఇనుగుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవా*

ఆకతాయిల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఆకతాయిల చేష్టలకు అడ్డుపడే వారే లేరనే రీతిలో వ్యవహరిస్తున్నారు రాత్రి అయితే చాలు ఈ ప్రాంతం సిట్టింగులకు ఆవాసం అవుతుంది గ్రామ శివారులలో అయితే పోలీసులకు పట్టుబడతామని భయంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు ఇది ఎక్కడో కాదు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణన్, చాచా నెహ్రూ మూడు విగ్రహాలు ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు మహాత్మ గాంధీ విగ్రహానికి రెండు చెవులు లేకుండా ధ్వంసం చేసి వీరంగం సృష్టించారు ఉదయాన్నే పాఠశాలకు విద్యార్థులు వచ్చేసరికి కాలీ సీసాలే దర్శనమిస్తున్నాయి మందు బాబులకు అడ్డాగా మారింది పాఠశాల ప్రహరీ గోడ వెంబడి ఖాళీ బీరు మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి పగిలిన సీసం ముక్కలు విద్యార్థులకు గుచ్చుకునే ప్రమాదం పొంచి ఉంది కాగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం చెవుల ధ్వంసం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు

# భూ యజమానులతో అదనపు కలెక్టర్ సమీక్ష

*నెల్లికుదురు, అక్టోబర్ 14, ప్రభాత వా*

జాతీయ రహదారి నిర్మాణానికి భూ ములు కోల్పోయిన రైతులతో మంగళవారం స్థానిక తహసీల్దార్ నరేష్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా 163బి ప్రాజెక్టుకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో హైవే విస్తరణ పనులు, భూ స్వాధీనం, పరిహారం చెల్లింపులు మరియు పెండింగ్ ఉన్న ఫైళ్లపై సమీక్ష చేపట్టారు. భూ యజమానుల సమస్యలను వినిపించి, తగిన సమయములో పరిష్కారం అందించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అధికారులు రైతుల మరియు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్ పనులు సజావుగా సాగేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హై వే అధికారులు, రెవెన్యూ విభాగం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# పంట వివరాలను నమోదు చేయాలి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల

*నరసింహుల పేట అక్టోబర్14 ప్రభాత వార్త*

రైతులు సాగుచేసిన ప్రతి పంట వివరాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామ గ్రామానికి వెళ్లి తప్పనిసరిగా గడువులోపు పంటల వివరాలను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం



విజయనిర్మల సిబ్బందికి సూచించారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా హాజరై అనంతరం పడమటి గూడెం గ్రామంలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలను పరిశీలించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేరుశనగ పంటలో తీసుకోవలసిన సమగ్ర సస్యరక్షణ తో పాటు యూరియాకు సంబంధించిన కార్డుల గురించి రైతులతో చర్చించి రైతులు యూరియా కంటే నానో యూరియా పై దృష్టి సాధించాలని రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ ఏఈఓ లు కళ్యాణి మోనిక ఆగ్రోస్ నిరవాకులు వేమ నరసింహారెడ్డి విజయపాల్ రెడ్డి మధు ఎల్లయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

*తొర్రూరు అక్టోబర్ 14 ప్రభాతవా*

తొర్రూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన మంగళపెల్లి బాలాజీ తండ్రి మంగళ పెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపాలిటీ 4వార్డు మాజీ కౌన్సిలర్ యమున జంపన్న పేర్ల ల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పి 75 కేజీల బియ్యంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో6వ వార్డు అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న ,జై సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాయి శెట్టి ఉపేందర్, మాజీ ఎంపీటీసీ ఆశయ్య, స్వామి, రిటైర్డ్ సిఐ రామస్వామి, అర్వపల్లి, ఎల్లయ్య ,చంద్రయ్య, సుధాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

*కేసముద్రం, అక్టోబర్ 14, ప్రభాత వార్త*

బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీం పని చేస్తున్నదని మహబూబాబాద్ షీ టీం ఎస్ ఐ సునంద అన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల, ఉన్నత పాఠశాలలో షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునంద




మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని అన్నారు. మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో షీ టీంను సంప్రదించాలని కోరారు. హెల్ప్ లైన్ నెంబర్లను ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యార్థినిలు సురక్షిత ప్రయాణం కొరకు టి సేఫ్ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా !! బాలల రక్షణ చట్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున , హై స్కూల్ హెచ్ ఎం జి శ్రీనివాస్, ఏ ఎస్ ఐ సుధాకర్, హెచ్ సి సుధాకర్, పిసీలు అరుణ, పార్వతీ, రేణుక పాల్గొన్నారు.

## పోషకాహార ప్రాధాన్యత తెలుసుకోవాలి

*కేసముద్రం, అక్టోబర్ 14, ప్రభాతవా*

గర్భిణీలు, బాలింతలు పోషకాహార ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించుకోవాలని, ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. పోషణ మాసోత్సవాలలో భాగంగా స్థానిక రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన పోషణ మాస కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్త హీనత, జనన బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని అన్నా రు. గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహార పదార్థాలను అంగన్వాడి టీచర్లు తమ లబ్ధిదారులకు సమయానికి అందజేయాలని కోరారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లలో సిబ్బంది కొరత , మౌలిక సదుపాయల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైద్యాధికారి నంద కిషోర్, ఏవో వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, రావుల మురళీ తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాలపై ప్రత్యేక అధికారి తనిఖీ

*కొత్తగూడ అక్టోబర్ 14 ప్రభాత వార్త*

మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్ ఇంచార్జి ఎంపిడివో రామకృష్ణ వసతి గృహాల తనిఖీలు చేసి విద్యారలతో సహపంతి భోజనం పొలారం లోని కస్తూర్బా ప్రపాఠశాలలో చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



ఆదేశాల మేరకు మండలలంలో మూడు రోజులు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్, ఫుడ్ సేఫ్టీ క్వాలిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీవీబీ అన్ని విద్యాసంస్థల వసతి గృహాలలో తనిఖీల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి వసతి గృహాలు, పాఠశాలల్లో పిల్లలకు పౌష్టిక ఆహారం నాణ్యమైన సాంకేతిక విద్య, సానిటేషన్, డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్, పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్య, మానసిక వైద్య పరీక్షలు చేపట్టి ఉన్నత విద్యా ప్రమాణాలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చెప్పటంమన్నారు.

## తడిచిన మక్కలు ప్రభుత్వం కొనుగోలు చేయాలి

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

భారీ వర్షాలకు తడిచిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన సిపిఎం ఏరియా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ఏజెన్సీలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో మొక్కజొన్న సాగు ఎక్కువగా చేస్తారని, రైతులు కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు ఆరబెట్టుకున్న మక్కలు తడిచి ముద్దయ్యాయని వాపోయారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చివరి సమయంలో చేతికి రాకపోవడంతో మక్క రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మక్కలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి మొక్కజొన్నలు ఖరీదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివి బియ్యం ఘటనపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గురుకుల విద్యాలయానికి చెందిన బియ్యం ప్రైవేటు వ్యక్తుల వద్ద పట్టుబడిన సంఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంగోతు చందూలాల్ కోరారు. ఈమేరకు మంగళవారం జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేసారు. కెజిబివికి చెందిన బియ్యం బయట ఒక ప్రైవేటు గృహంలో పట్టుబడి నెలరోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేనితీరుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.






## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు

*పరకాల అక్టోబర్ 14 (ప్రభాత వార్త)*

పరకాల నియోజకవర్గ పరిధిలోని నడికూడ మండలం నార్లపూర్, వరికోల్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు మంగళవారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తోలి ఏడాది లోనే రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విధ్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుండి 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందేర్ గౌడ్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయినా రవీందర్ యాదవ్, పాడి ప్రతాప్ రెడ్డి, పర్నెం మల్లారెడ్డి, చాడ తిరుపతి రెడ్డి, పర్నెం తిరుపతి రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు సాంబయ్య, నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ కొమురవెల్లి సందానధం, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఒరగంటి సంతోష్, దొరి శ్రీనివాస్, నారపురి సారంగా పాణి, జక్కుల రవి, బండ శ్రీనివాస్, బండ అశోక్, మెరుగు రాజయ్య, అమితా బచ్చన్, శనిగరపు సాంబయ్య, శనిగరపు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**- పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు**

**- లబ్ధిదారులు వారంరోజుల్లో పనులు ప్రారంభించాలి**

**- ఎమ్మెల్యే కడియంశ్రీహరి, ఎంపీ కడియం కావ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందుకే సంక్షేమ పథకాలన్నీ మహిళలపేరు మీదనే అమలు చేస్తుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 256మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ కడియంకావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వ్యవసాయ మోటార్లను పంపిణి చేశారు.

**- పేదల సొంతింటికల సాకారంకోసమే ఇళ్లపథకానికి శ్రీకారం..: ఎమ్మెల్యే కడియంశ్రీహరి**

తెలంగాణ రాష్ట్రంలోని పేదప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 22వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 4లక్షల50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3వేల 500ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 3360ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేశామని, అందులో 95శాతం ఇండ్ల పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. రాబోయే రెండుమూడు నెలల్లో మరో 3,500ఇల్లు రాబోతున్నాయని, అర్హులైన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన పేదలందరికి ఇందిరమ్మఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరికీ కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వవద్దని అన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్‌లింకేజి వంటి వాటిని సరిచూసుకోవాలని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో బిల్లులు వచ్చే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఆర్థిక వెసులుబాటులేని వారికీ మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసే విధంగా ఎంపిడివోలు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు స్వంత ఇంటి కలను నెరవేర్చాల్లన్నదే నా కోరిక అని వెల్లడించారు.



**- మహిళల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్‌పార్టీ..: ఎంపీ కడియం కావ్య**

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా నిలిచిందని ఎంపీ కడియం కావ్య అన్నారు. మహిళలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో ఆ ప్రాంతం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి 1,075 కోట్లతో నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎంపీ కావ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ, హన్మకొండ జిల్లాల హౌసింగ్ పీడీలు మాతృనాయక్, హరికృష్ణ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, డిఈలు, ఏఈలు, ఎంపిడివోలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫీజు తగ్గించాలని ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం అదిలాబాద్ జిల్లాలలో చదువుతున్నటువంటి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పెంచిన మొదటి సెమిస్టర్ ఫీజులు తగ్గించాలని, యూనివర్సిటీ ఇచ్చిన ఫీజు పట్టికను అనుసరించకుండా అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిఎస్‌ఏ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. డిఎస్‌ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ విడుదలచేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీగా మార్పులు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేద మధ్యతరగతి కుటుంబాలని వారు పొద్దున లేస్తే ఎర్రని ఎండలో పనిచేస్తూ వాళ్ల పిల్లలు బాగా చదువుకోవాలని, ఆశతో డిగ్రీలు చదివిస్తుంటే యూనివర్సిటీ అధికారులు మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా భారీగా ఫీజులు పెంచుతుంటే పేద కుటుంబాల విద్యార్థులు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. ఇంతకుముందు ఉన్న రిజిస్ట్రేషన్ ఫీజు రూ.80 ఇప్పుడు ఏకంగా1200 వందలకు పెంచడం సిగ్గుచేటు అని, వివిధ రకాల పేర్లతో మొత్తం ఫీజు విద్యార్థులు కట్టవలసింది1340 కానీ 3250 రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు వెంటనే పెంచిన ఫీజులు మొత్తము తగ్గించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఇచ్చిన ఫీజు పట్టికను పట్టించుకోకుండా కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు అధిక విధులు తీసుకుంటున్నారని, అయినా కానీ యూనివర్సిటీ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు చూస్తున్నారని వెంటనే యూనివర్సిటీ అధికారులు ఆయా కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల వేలాది మంది విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సంజయ్, జాషువా, రాజ్ కుమార్,శశిధర్, శ్రీధర్ డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్లపై చెత్తాచెదారం

**రామప్ప కాలనీలో పారిశుధ్యలోపం**

**రోగాల బారిన పడుతున్న కార్మిక కుటుంబాలు**

**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



సింగరేణి యాజమాన్యం పారిశుద్ధ్య పనులు చేపట్టినందున కార్మిక వాడల్లో చెత్తాచెదారం పెద్ద ఎత్తున కనబడుతున్నది. భూపాలపల్లి ఏరియాలోని కార్మిక కుటుంబాలు నివసించే రామప్ప కాలనీలో గత కొన్ని రోజులుగా పారిశుద్ధ పనులు చేపట్టినందున రోడ్లమీద చిత్తాచెదారం కనబడుతున్నది. దీంతో కార్మిక కుటుంబాలకు అంటువ్యాధులు ప్రబలి రోగాల బారిన పడుతున్నారు. అధికారులు నివసించే మంజూరు నగర్ బంగ్లా ఏరియాలో నిత్యం పారిశుధ్య పనులు చేపడుతుండగా కార్మిక కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో మాత్రం ఎందుకు పనులు చేపట్టడం లేదని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం శానిటేషన్ విభాగం ఉద్యోగులు సిబ్బంది నిరక్ష ్యల్లి వహించడం వలన రామప్ప కాలనీలో చెత్తాచెదారం కనబడుతున్నది దుర్వాసన వెదజల్లుతున్నది. తక్షణమే సింగరేణి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కార్మిక



# ధరఖాస్తు తీసుకోవడం మా బాధ్యత

**ఎంపిక చేయడం**

**అధిష్టానం బాధ్యత**

**-జిల్లాపార్టీ అధ్యక్ష పదవికి ఆసక్తి గలవారు ధరఖాస్తు చేసుకోవచ్చు**

**-ఏఐసీసీ బృందం**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని డీసీసీ అధ్యక్ష పదవికి పార్టీలో ఉన్న ఆసక్తి గల వారు ఎవరైనా ధరఖాస్తు చేసుకోవచ్చని, ధరఖాస్తులు తీసుకోవడం మా బాధ్యత అని.. ఎంపిక చేయడం మాత్రం అధిష్టానం చూసుకుంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకర్, ఎం.డి అవేజ్, ఇందిరా రావులు స్పష్టం చేశారు. తెలంగాణ కార్యక్రమం థీమ్ టీపీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి ప్రజా నాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని, జిల్లా



కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆసక్తి గల వారు ఎవరైనా ధరఖాస్తు చేసుకోవచ్చని ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి వారి అభిప్రాయాలను టీపీసీసీ, ఏఐసీసీకి పంపుతామన్నారు. ఈ విధానంతో పార్టీ అంతర్గతంగా మరింత బలపడుతుందని అన్నారు. గతంలో డీసీసీ అధ్యక్షునిగా పనిచేసిన వారికి రెండవ సారి అవకాశం లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా పార్టీలో గత ఐదేళ్లుగా కొనసాగుతున్న వారినే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధుల బంధువులకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వబోమని తేల్చిచెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ లకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అనంతరం ధరఖాస్తు ఫారాలను విడుదల చేసి అబ్జర్వర్లకు అందజేశారు. ఈ మేరకే జిల్లాస్థాయి నాయకులతో వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ నిర్వహించారు. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీకి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. కాగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్ష పదవికి పలువురు నాయకులు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు సురేష్, జిల్లా, మండల, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను అణిచివేస్తే తీవ్ర పరిణామాలు

**-జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్**

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ కులస్తులను అణిచివేసేందుకు కుట్రలు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రధాన రహదారిపై మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొంత మంది అగ్రకుల నాయకులు కుట్ర పన్నుతున్నారన్నారు. సామాజిక న్యాయం లభించేందుకే తాము ఉద్యమాలు చేస్తున్నామన్నారు. శాంతియుతంగా, రాజ్యాంగ ప్రకారం తమకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలన్నారు. కొంత మంది కుట్ర దారుల ఎత్తుగడలను తాము తిప్పికొడుతామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, అధికార ప్రతినిధి మరుపాల వీరస్వామి, యూత్ అధ్యక్షుడు కదారి సురేష్, జిల్లా కార్యదర్శులు సంగెం రమేష్, మేర్గు శంకర్‌లింగం, ముత్యం చేరాలు, బూర సుదర్శన్‌గౌడ్, కుసుమ నరేందర్, మహిళా అధ్యక్షురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, నర్సయ్యగౌడ్, కుండె కుమారస్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మంగళవారం చెన్నారావుపేట మండల పంచాయతీ కార్యదర్శులు కలిశారు. ఇటీవలే ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందడంతో వారంతా ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి ఎమ్మెల్యేను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దబ్బెట కృష్ణంరాజు, మండల అధ్యక్షుడు గొడిశాల వికాస్, కార్యదర్శులు కత్తెరపల్లి రాజు, శ్యామ్, నర్సింహరాములు, రమేష్, చేరాలు, సంతోష్, రంజిత్, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లికి అప్పగించిన నర్సంపేట డిపో ఉద్యోగులు

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



తప్పిపోయిన బాలికను తిరిగి మంగళవారం నర్సంపేట డిపో ఉద్యోగులు తన తల్లి చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళితే కండక్టర్ కొలిపాక రాంబాబు, డ్రైవర్ శ్రీను డ్యూటీ లో వరంగల్ బస్టాండ్ నుండి నర్సంపేట కి వస్తున్న క్రమంలో స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న అమ్మాయిని చూసారు. ఆమె ఉదయం ఇదే బస్సు ఎక్కి మళ్ళీ తిరుగు ప్రయాణం కొరకు అదే బస్సు ఎక్కింది. అనుమానం వచ్చి అమ్మాయిని వివరాలు అడగగా ఆమె గట్టి గీత మాధురి వయస్సు 11సం.లు కొత్తగూడ మండలం ముస్మి గ్రామం అని చెప్పింది. స్కూల్ కి వెళ్లకుండా ఆమె వరంగల్‌కు వచ్చినట్లు ఆ బాలిక పేర్కొనగా తల్లికి ఫోన్‌ద్వారా సమాచారం అందించి, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ ఆదేశానుసారం డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆర్‌టిహెచ్‌ప్రసాద్ సూపర్ వైజర్ల సమక్షంలో అమ్మాయిని తల్లికి అప్పగించారు. వారు డిపో అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ పట్టుదల ఎంతో ముఖ్యం

**-డీఈవో రంగయ్యనాయుడు**

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్యనాయుడు అన్నారు. చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే మధ్యాహ్నభోజన నిర్వహణ ఎలా చేస్తున్నారు అందుకు సంబంధించిన ఆహార పదార్థాలను పరిశీలించి తరగతుల గదులకు వెళ్లి విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల బాలికలకు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్ ఉందన్నారు. పాఠశాల స్థాయి నుండే పోటీ తత్వం అలవర్చుకోవడం ఎంతో మంచిదన్నారు. రాబోయే పది వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలన్నారు. అలాగే స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుల డిజిటల్ లెర్నింగ్‌పై నిర్వహించే తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ, స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గాలికుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

నేటి నుండి మండలంలో ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట పశువైద్యాధికారి డా.మంజీలాల్ తెలిపారు. ఈ నెల 15న ఖాదర్‌పేట, లింగగిరి, కోనాపురం, 16న సూర్యపేటతండా, కాల్‌నాయక్‌తండా, 17న గొల్లబామతండా, తోపనగడ్డతండా, 18న గొల్లపల్లి, బాపునగర్, 21న జోజిపేటనారాయణతండా, లింగాపురం, 22న పాపయ్యపేట, సూర్యపేటతండా, 23న ధర్మతండా, 24న అమృతండా, కందిగడ్డతండా, ఉప్పరపల్లి, 25న బోజర్యు, 27న పుల్లయ్యబోడుతండా, పత్తినాయక్‌తండా, 28న ఎల్లాయిగూడెం, 29న చెరువుకొమ్ముతండా, అమీనాబాద్, 30న పదహారుచింతల్‌తండా, 31 బోడమాణిక్యతండా, నవంబర్ 1న తిమ్మరాయినిపహాడ్, జల్లి, 4న అక్కల్‌చెడ, 5న ఈర్యతండా, 6న చెన్నారావుపేట గ్రామాలలో శిబిరాలు ఉంటున్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## స్నేహ సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

గ్రామాల్లో ఉన్నటువంటి స్నేహ సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఉప్పరపల్లి పాఠశాల హెచ్‌ఎం జయ అన్నారు. స్థానిక పాఠశాలలో ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వీవోఏలకు స్నేహ సంఘాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ నైపుణ్యం వికాసం పెంపొందించేందుకు ఈ సంఘాలు తోడ్పాటును అందిస్తాయన్నారు. కేవలం ఈ సంఘాలు గ్రామాల్లో బాలికలను యువతులను సంఘటితం చేస్తాయన్నారు. వారు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, రజిత, ఏఎన్‌ఎం రజిత, గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీవోఏలు శ్యామ్, శరత్‌బాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం

**-ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి**

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త




కార్మిక హక్కుల రక్షణకు, అమలు కావడానికి ఐక్యతతో పోరాటమే ఏకైక మార్గమని ఆ దిశలో కార్మిక వర్గం ముందుకు సాగాలని ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఐరన్ హార్డ్వేర్ మరియు ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ సమావేశం సంఘ అధ్యక్షులు పాశం రాజిరెడ్డి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఈ క్రమంలో ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనాలు ఇతర కార్మిక ప్రయోజనాలు అమలు కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ ఆచరణకు నోచుకోవడం లేదని కార్మిక శాఖ తగిన విధంగా దృష్టి పెట్టకపోవడంతో షాపుల్లో పనిచేసే కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా తక్షణమే వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులను గుర్తించి కార్మికుల వర్తించే హక్కులను చట్టాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తూనే హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ సలహాదారులు మహమ్మద్ మాషూక్, ప్రధాన కార్యదర్శి కుడుతల రాజు, కోశాధికారి సముద్రాల అశోక్, ఉపాధ్యక్షుడు ముత్యాల భద్రయ్య, నాయకులు శ్రీను, శ్రావణ్, మల్లయ్య, మని, కృష్ణమూర్తి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యార్థులకు సాంకేతిక రంగంలో విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యపై ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని జిల్లా విద్యాధికారి బి. రంగయ్య నాయుడు అన్నారు. నర్సంపేట మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల, జయముకి ఇంజనీరింగ్ కళాశాలలలో డిజిటల్ లెర్నింగ్ పై గణిత,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు అందిస్తున్న శిక్షణలో భాగంగా మంగళవారం శిక్షణ శిబిరాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యాపరంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన సాగాలని ప్రభుత్వం డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు సాంకేతికంగా కంప్యూటర్ లపై అవగాహన కల్పించాలన్నారు. సాంకేతిక విద్యనువిద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదుగుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలలో డిజిటల్ విద్య నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 13 మండలాలకు చెందిన గణిత,భౌతిక శాస్త్ర బోధన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కొర్ర సారయ్య, ఏఎంవో సుజన్‌తేజ్, సరళ, శిబిరం ఇన్చార్జులు భిక్షపతి, పాపమ్మ, ఎస్ఆర్పీలు రాజప్రభు, సురేష్ కుమార్ సుధాకర్, గణేష్ కుమార్ ఉల్లాస్ ఇంచార్జి రాజేంద్రప్రసాద్ 16 మంది డిఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఐటీ కమ్యూనికేషన్, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ గత పది రోజుల క్రితం మృతిచెందగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ కమ్యూనికేషన్ అసెంబ్లీ వివరాలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దొంతి మాధవ రెడ్డి ఇంటికి చేరుకొని వారి తల్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. దొంతి మాధవరెడ్డికి, వారి సోదరులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సభ్యులు కె.ఆర్ నాగరాజు, భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పాల్వల్లి డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్, రెడ్డి పీసీసీ కార్యదర్శి కాజర్ల అశోక్ కుమార్ గౌడ్, తన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమాజసేవలో విద్యార్థులు ముందు ఉండాలి

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏ చేంజ్ స్టార్ట్ విత్ ఆజ్ (మార్పు మన తోటే ప్రారంభం) అనే అంశంపై కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా వైబ్రేంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. శేషు కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మార్పు మంచి కొరకు జరగాలని అది మన నుంచే ప్రారంభం కావాలని విద్యార్థులు కూడా తమ సమయపాలనను, సమాజ సేవ వంటి కార్యక్రమాలను తమతో ప్రారంభం చేయాలని తమకు తోచినంత సహాయము పక్కవారికి చేసి మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలబడాలని కోరుకున్నారు. తమ యొక్కఅభ్యున్నతి తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధనకు తమ యొక్క కృషిని ప్రారంభించాలని తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికలను ప్రారంభించాలని రాబోయే పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని కోరుకున్నారు. వైబ్రేంట్ కళాశాల ప్రిన్సిపల్ టి.శేషు కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావం విద్యార్థులలో ఇముడుతుందని మంచితనం, మానవత్వంతోపాటు ఎన్ఎస్ఎస్ తమను అభివృద్ధి చేసుకోవడంతో పాటు పక్కవారికి కూడా సమాజ సేవలో భాగం చేస్తుందని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో మార్పు కొరకు తమ వంతు ప్రయత్నాలను కొనసాగించాలని మంచి మార్గంలో నడవడానికి తమతో పాటు సమాజాన్ని నడిపించడానికి వాలంటీర్లు అందరూ ముందుండాలని కోరుకున్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ యం. రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య, అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ పూర్ణచందర్ మరియు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యం

నెక్కొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యమని టిజిరెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ అన్నారు. మంగళవారం నెక్కొండ మండలంలో మంగళవారం జరిగిన మోడల్ సోలార్ విలేజ్ అవగాహన సదస్సు గ్రామ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో రెడ్‌కో అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇదే దిశగా రెడ్‌కో నేతృత్వంలో పలు గ్రామాల్లో సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన సమావేశాలు జరిగాయని, అందులో భాగంగా సౌర విద్యుత్ వినియోగం పెంచడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహద పడడం, గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయని, పౌరులు సబ్సిడీతో సులభంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిరెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ నరేష్, నెక్కొండ నగర పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్ మరియు గ్రామస్తులు కుసుమ చెన్నకేశవులు, చల్ల నవీన్ రెడ్డి, తోట సాంబయ్య కదురు సాంబయ్య, తోకల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నేడు ఖానాపురం మండల పశు వైద్యశాలలో గాలికుంటు నివారణ టీకాలు చేయడం జరుగుతుందని పశువైద్యధికారి డా.శ్రీలక్ష్మి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో ఖానాపూర్ మండల పరిధి గ్రామాలలో గాలికుంటు నివారణ టీకాలు వేయబడును. ఇట్టి కార్యక్రమం ఖానాపూర్ పశువైద్యశాలలో బుదవారం ఉదయం 7గం.లకు ప్రారంభించనున్నట్లు ప్రారంభోత్సవానికి పశు సంవర్ధక శాఖ డివిహెచ్ఓ వరంగల్ వీఏఎస్‌లు, వీఏలు, గోపాలామిత్రులు పాల్గొననున్నట్లు, రైతు సోదరులు ప్రతి గ్రామంలో సహకరించి ఆవులు, లేగలు, గేదెలు, దూడలకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఖానాపురం మండల పరిధిలోని ఖానాపూర్, రంగాపూర్, కొత్తూరు, రాగం పేట, ధర్మారావుపేట,బుధరావుపేట, చిలకమ్మా నగర్, మంగళ వారి పేట, మనుబోతుల గడ్డ, నాజీ తండా, వేప చెట్టు తండా, బోటి మీది తండా, కొత్తిమీర తండా, అశోక నగర్, దబిడిపేట, బండమీది మామిడి, అయోధ్య నగర్, కీరియా తండా మొదలగు అన్ని గ్రామాలలో టీకాలు వేయనున్నట్లు రైతు సహోదరులు పశు వైద్య సిబ్బందికి సహకరించి టీకాలు వేయించుకోవాలని తెలిపారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

బయ్యారం,అక్టోబర్14,ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్రంలోని వనపర్తి జిల్లాకేంద్రంలో ఈ నెల 28,29,30తేదీల్లో తలపెట్టిన పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పలు విద్యాసంస్థలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల్లో త్యాగాల చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని, శాస్త్రీయ విద్యాసాధనే లక్ష్యంగా సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తూ 50వసంతాలు పూర్తిచేసుకుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన పిడిఎస్‌యు రాష్ట్రం ఏర్పడ్డాక నాల్గవ మహాసభలను నిర్వహిస్తున్నందున విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సందీప్, సంపత్, మనోజ్, స్రవంతి, శ్రీలక్ష్మి, సరస్వతి, వర్షిత, సిద్దు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సోచట్టంలో శిక్షలు కఠినంగా ఉంటాయి

### -పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:




పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలబాలికలను లైంగికంగా వేదిస్తే ఫోక్సో చట్టం ద్వారా కఠిన చట్టాలు అమలవుతాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని ధర్మన్న కాలనీలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాలలో బాల్య వివాహ నిషేద చట్టం గురించి జూనియర్, సీనియర్ కేటగిరిలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక నష్టాలు వాటిల్లుతాయని, పిల్లలు శారీరక, మానసికంగా వికాసం చెందకపోవడం తదితర సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ సందర్భంగా ఫోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది శృతి, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నాయకుల నిరాహార దీక్ష

చిట్యాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పేరుకుపోయిన ప్రజల సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏబీవీపీ నాయకులు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు . ఏబీవీపీ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత హాస్టల్ వెల్ఫేర్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్ , విభాగ్ కన్వీనర్ సుజిత్ లు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూత్రశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, జూనియర్ కళాశాలలో వెంటనే మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్, డిగ్రీ,విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలని కోరారు. నూతనంగా నిర్మించిన బస్టాండ్ ను వెంటనే ప్రారంభించాలని, పాఠశాలలకు సమీపంలో ఏర్పాటుచేసిన బ్రాందీ, అక్రమ సిట్టింగ్ షాపులను వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్, కళాశాల అధ్యక్షుడు కౌశిక్, నాయకులు శశి వర్ధన్, అభిరామ్, గణేష్, హేమంత్, జయ ప్రకాష్, వినయ్, సూరజ్, సాయి చరణ్, నాని, కిరణ్, ప్రణయ్, మహేష్, శంకర్, అభినయ్, రామకృష్ణ, వరుణ్ తేజ, అజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్

భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి దేవుని ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎన్.ఎస్.ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.